17 వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
29 శనివారం, జూన్ 2024 పేజీలు: 08

## గండి క్షేత్రంలో అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలి

### ముకుంద రెడ్డి పై విజిలెన్స్ విచారణ జరిపించాలి
### టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడవి జిల్లా వేంపల్లి మండలంలో వున్న గండి ఆంజనేయస్వామి క్షేత్రంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి భాద్యులపై చర్యలు తీసుకోవలెనని కోరుతూ ఎమ్మెల్సీ రామ్ పాల్ రెడ్డి ఎండో మెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు పత్రికా ముఖంగా తెలియజేస్తూ కడప జిల్లా వేంపల్లి మండలంలో వున్న గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో గత ఐదు సంవత్సరాలుగా అనేక అవకతవకలు, అక్రమాలు జరిగాయి అర్హత లేకున్నా ముక్కుద రెడ్డి అనే ఉద్యోగని ఈఓ గా నియమించి, ఇష్టాను సారంగా అక్రమాలు చేశారు ఉచిత అన్నదానం. భక్తులు ఇచ్చే విరాళాలు, దుకాణాల ద్వారా వచ్చే ఆదాయంలో ప్రసాదాల విక్రయాలు నిర్మాణాల విషయంలో ఇలా అనేక విషయాలలో అక్రమాలకు పాల్పడ్డారు, ఇష్టానుసారంగా వైస్సార్సీపీ వారిని ఉద్యోగులుగా నియమించారు. నిధులను దేవస్థానం అకౌంట్ లో జమ చేయకుండా ఈడి అకౌంట్‌లో వేసుకొని దుర్వినియోగం చేశారని, సంబంధిత అధికారులకు మనవి చేయడమేమనగా ఈఓ ముకుంద రెడ్డి పై విజిలెన్సు విధారణ జరిపించాలని, అలాగే విచారణ పూర్తయ్యే వరకు కమీషనర్ కార్యాలయానికి సరెండర్ చేయాలని కోరుచున్నామని ఫిర్యాదు చేశారు.

## దివిటివారిపల్లెలో అమానుషం..

## మహిళను నరికి చంపిన గుర్తు తెలియని కసాయి..

### గొడవను అడ్డుకోబోయిన రైతు పైనా కొడవలితో దాడి..
### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ సద్గురుడు..
### నిమ్మనపల్లి మండలంలో కలకలంరేపుతున్న మహిళ హత్య కేసు....



మదనపల్లె/నిమ్మనపల్లె మేజర్‌న్యూస్: నిమ్మనపల్లె మండలం, దివిటివారి పల్లెలో గురువారం రాత్రి మహిళ దారుణ హత్యకు గురికావడం తీవ్ర కలకలం రేపుతోంది.. ఘటనకు సంబంధించి మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు తెలిపిన వివరాల మేరకు.. పలమనేరు పట్టణం నాగుల రాళ్ల వీధికి చెందిన గణపతి తన రెండవ భార్య భారతి (20)ని వెంట తీసుకుని చేపలు వేటాడేందుకు మదనపల్లి నియోజకవర్గంలోని నిమ్మనపల్లి మండలంలో ఉన్న బహుద ప్రాజెక్టు లోనికి వచ్చాడు. రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో ప్రాజెక్టుకు ఆనుకునే ఉన్న దివిటివారి పల్లె గ్రామంలోని రైతు వ్యవసాయ పొలంలో నిర్మించిన పూరి పాకలోకి ఇద్దరు వచ్చారు. అప్పటివరకు ఇద్దరూ బాగానే ఉన్నారు. ఇంతలో ఏం జరిగిందో గణపతి తన భార్య భారతిని కొడవలితో అతి దారుణంగా నరుకుతుండగా పొలం యజమాని వెంకటరమణ కుమారుడు మంజునాథ (28) మహిళ అరుపులు విని వెంటనే ఘటన స్థలానికి వెళ్లి గొడవను అడ్డుకుపోయాడు. అప్పటికే ఆమె రక్తపు మడుగులో విలవిలలాడుతుండగా నిలదీసిన మంజునాథను ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా మంజునాథపై తెగబడ్డారు. కత్తితో విచక్షణా రహితంగా దాడి చేయడంతో, గొంతుపై గాయాలయ్యాయి. తన సెల్ ఫోన్ అక్కడే వదిలి మంజునాథ్ గ్రామంలోకి పరిగెత్తాడు. అప్పటికే అతడికి మాటలు రాకపోవడంతో కుటుంబ సభ్యులు మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వేలూరు సీఎంసీకి తరలించారు. దివిటివారిపల్లెలో యువతి దారుణంగా హత్యకు గురైందనే సమాచారం బయటకు పొక్కడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు, నిమ్మనపల్లె పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని 4లో

## హత్యరాల పవిత్రతకు పంగనామాలు

పవిత్ర గంగాజలంలో అశుద్ధ నీరు - బహిరంగంగా కనిపిస్తున్న పట్టించుకోని అధికారులు
నిర్లక్ష్యపు నీడలో ఆలయ పరిసరాలు - ఉత్సవాల సమయంలో తప్ప కనిపించని పర్యవేక్షణ
నిద్రావస్తలో ఆలయ పెద్దలు - పవిత్ర జలం అనుకొని అశుద్ధ నీటిని నెత్తిన చల్లుకుంటున్న భక్తులు
ఇదేం కర్మ రా అంటూ భక్తులు ఆవేదన





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: హత్యరాల ఈ పవిత్ర పుణ్యక్షేత్రం పేరు చెబితే అక్కడ పురాణ కాలం నుంచి జరిగిన అద్భుతాలు, నెలకొన్న ఎంతో మహిమగల దేవుని గొప్పతనం అందరికీ గుర్తొస్తుంది. ఎంతోమంది గొప్ప గొప్ప శివ భక్తులు కూడా హత్యరాలను దర్శించుకుని తరించిపోతారు. సాక్షాత్తు పరశురాముడు అలాంటివారే ఇక్కడ ఉన్న పవిత్ర జలాలలో స్నానమాచరించి పునీతులయ్యారని చెప్పుకుంటూ ఉంటారు. అయితే బ్రహ్మోత్సవాల సమయంలో అత్యంత హంగామా చేసే అధికారులు, ఆలయ పెద్దలు తర్వాత మాత్రం ఆలయ పరిస్థితిని గాని, అక్కడ జరుగుతున్న అపరిశుభ్రతను గాని, భక్తుల మనోభావాలను కానీ ఏమాత్రం లెక్కలోకి తీసుకోకుండా ఉత్సవ విగ్రహాల నిలిచిపోయారు. అది ఎంతలా అంటే భక్తులు పవిత్ర జలంగ భావించే నీటిలో మనుషులు వాడే అశుద్ధపు నీరు కలుషితమవుతున్న పట్టించుకోనంత నిర్లక్ష్యంగా అధికారులు ఆలయ పెద్దలు వ్యవహరిస్తున్నారంటే పరిస్థితి ఎలా 4లో

## నిత్యవసర సరుకులు సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

### పౌరసరఫరాల గోదామును ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్: నిత్యవసర సరుకులను చౌక దుకాణాలకు సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులను ఉపేక్షించేది లేదని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పౌర సరఫరాల గోదామును శుక్రవారం అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాము నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన, ఉదాసీనంగా వ్యవహరించిన చర్యలు తప్పవని గోదాము అధికారి మల్లికార్జున బాబును హెచ్చరించారు. గోదాములోని స్టాకు రిజిస్టరు,సరుకుల దిగుమతి దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.చౌక దుకాణాలకు సకాలంలో సరుకులను రవాణా చేయాలని అన్నారు. రేషన్ బియ్యం తమకు ఇంకా పంపలేదని డీలర్లు ఫిర్యాదు చేయకుండా సకాలంలో వారికి పంపించాలని గోదాము అధికారికి సూచించారు. చౌక దుకాణాలకు పంపించే బియ్యాన్ని తప్పని సరిగా తూకం వేయాలని, తూకం వేయకుండా పంపిస్తే చర్యలు తీసుకుంటామని గోదాము సిబ్బందిని ఆయన హెచ్చరించారు.అనంతరం తూకాలు వేసే పరికరాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె తహసిల్దార్ కుమారస్వామి, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసి ల్దార్ ఉస్మాన్ సాహెబ్, ఆర్ఐ సమ్మత్ ఖాన్ మరియు గోదాము సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధి, సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తా

### - మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : బీసీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. కురువంక ఎంపిటిసి బెల్లె హారతి, కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి అల్పాహారం చేశారు. అదేవిధంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు వల్లిగట్ల రెడ్డెప్ప,కురబ సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యేని కురవ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇక పోతే కురబలకు 2024 ఎన్నికల్లో కురబలకు తగినన్ని ఎంపీ,ఎమ్మెల్యే స్థానాలు కేటాయించి ఒక మంత్రి పదవిని కేటాయించడం జరిగిందన్నారు. బెల్లె రెడ్డి ప్రసాద్ దంపతులు టిడిపి విజయానికి కృషి చేయడం పట్ల ఆయన ప్రశంసించారు. అనంతరం వల్లిగట్ల రెడ్డెప్ప,బెల్లె రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం అభివృద్ధికి సంకేతమన్నారు. ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించ గలిగే సత్తా కలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని కితాబునిచ్చారు. ఇక షాజహాన్ బాషా నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం 4లో

## మొక్కలు నాటండి ప్రకృతిని కాపాడండి

### చాపాడు వైద్యాధికారి డా. రాజేష్ కుమార్



చాపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలదిన్నే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ప్రపంచ వృక్ష దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చాపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఓబులేసు ఆయా ఆరోగ్య కేంద్రాలలో పాల్గొని ప్రపంచ వృక్ష దినోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం రాజేష్ కుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటండి -ప్రకృతిని కాపాడండి, భవితరాలకు మంచి భవిష్యత్ను ఇవ్వండని పేర్కొన్నారు. చాపాడు, నక్కలదిన్నె ఆసుపత్రులలో , పలు రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు మామిడి, జామ, కలమంద, నేరేడు, మందార, మల్లె, వేప వైద్య సిబ్బందితో కలిసిమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, సూపర్ వైజర్స్ బాబురెడ్డి, సరస్వతీ, ఫార్మసీ అధికారి సుభాషిణి, యుడిసి లోకేష్, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ సిబ్బంది నరేష్, కళావతి పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలసిన టీడీపీ శ్రేణులు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిని తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులు మంత్రి స్వగృహంలో కలిశారు. రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి మొటు కు శివ, గట్టు టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డన్న, శుక్రవారం చిన్న మండెం మండలంలోని తన స్వగృహంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి దుశాలవ కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు బి. కొత్తకోట మండలం గట్టు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మొటుకు మల్లికార్జున, సూరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాక్ పులివెందుల నందు ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ న్యాక్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా పులివెందుల నందు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనల కార్యక్రమం ద్వారా ప్రతిష్టత్మకంగా నిర్వహించనున్న ఉచిత మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి ఆసక్తి కల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నాము అని డైరెక్టర్ రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక ముఖంగా తెలియజేస్తూ

ఈ క్రింద తెలిపిన వృత్తి నైపుణ్య తరగతులను పులివెందుల నాక్ సెంటర్ నందు శిక్షణ ఇవ్వటం జరుగుతుంది.

కోర్సు వివరాలు:

1. అసిస్టెంట్ సర్వేయర్
2. ఎలక్ట్రీషియన్
3. జూనియర్ ఎక్స్కవేటర్ ఆపరేటర్
4. టైలరింగ్
5. ఎలెక్ట్రికల్ వెహికల మెయింటెనెన్స్

ఆసక్తి కల 10వ తరగతి ఆపై చదివి 18 సంవత్సరములు నుండి 35 సంవత్సరములు వయస్సు కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. జులై 09 వ తేదీ లోపల ఆధార కార్డ్ ,రేషన్ కార్డ్ సర్టిఫికేట్స్, 2 ఫోటోస్ న్యాక్, నగరి గుట్ట నందు అందజేయవలయును. ఇతర వివరములకు ఈ నెంబర్లను 9985142155, 9885331972 సంప్రదించండి.

## రామరాజు పల్లి దళిత వాడ సమస్యలు పరిష్కరించాలి




కడప రూరల్ మేజర్ న్యూస్: నగర పరిధిలోని రామ రాజు పల్లె గూడూరు హరిజన వాడ సమస్యలను అధికారులు పరిష్కారించాలని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) జిల్లా అధ్యక్షుడు ఇమ్మాను యేలు, కార్యదర్శి కె మునెయ్య కోరారు 48వ డివిజన్ రామ రాజు పల్లి ఎస్సీ కాలనీ మురికి నీటిలో మునిగి ఉందని ఆవేదన వ్యక్తంచేశారు శుక్రవారం దళితుల స్మశాన వాటికను వారు పరిశీలించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాల నుండి స్పందన లో నగర కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళా మని చెప్పారు నీరు నిల్వ కాకుండా ఎత్తు లేపాలని, లోపల ఉన్న మురికి నీటిని తొలగించాలని ఎన్ని వినతి పత్రాలు ఇచ్చామని చెప్పారు కాని సంబం ధిత అధికారులు పట్టించు కోలేదన్నారు. ఇప్పటికైనా దళితుల స్మశాన వాటిక లో అభివృద్ధిపరిచి మట్టి తోలాలని మురికినీరు తొలగించే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు స్మశానం మెయిన్ గేట్ లేకపోవడంతో స్మశానం లోపల మురికినీటిలో మూగజీవాలు జంతువులు వెళ్లే పరిస్థితి ఉందన్నారు కావున కార్పొరేషన్ అధికారులు వెంటనే దళితుల స్మశాన వాటిక అభివృద్ధి చేసి వర్షపు నీరు డ్రైనేజ్ వాటర్ స్మశానంలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఇందులో రామరాజుపల్లె యూత్ చంద్ర. చెన్నకేశవు ఇంద్ర శివ వెంకట సుబ్బయ్య పరిశీలనలో పాల్గొన్నారు

## సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం

### సుగువాసి బాలసుబ్రమణ్యం



వీరబల్లి, , మేజర్ న్యూస్ వీరబల్లి మండలం కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం మంచి పరిపాలనే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని రాజం పేట టిడిపి ఇన్చార్జ్ సుగువాసి బాలసుబ్రమణ్యం తెలిపారు శుక్రవారం ఆయన మండలం లోని మండల మహిళా సమైక్య వార్షిక మహా సభకు ముఖ్య అతిథి గా హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్వాక్రా స్థానాలకు విశిష్ట స్థానాన్ని కల్పించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు బ్యాంకు రుణాలపై పది లక్షల వరకు వడ్డీ భారం ప్రభుత్వం భరిస్తుందన్నారు అనం తరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పింఛన్దారులకు 152 కోట్ల రూపాయలు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. స్థానిక మండల టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల వ్యవస్థను రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఏర్పాటు చేసింది చంద్ర బాబు నాయుడు అని అన్నారు. నేటి తెలుగు దేశం ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మండలంలో ప్రతి గ్రామం లో అభివృద్ధి పనులు చేయడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తాదన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేస్తా దన్నారు. ప్రభుత్వం మహిళల జీవనోపా దుల అభివృద్ధికి పాటు పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు రెడ్డప్ప రెడ్డి ఎంపిటిసి పద్మనాభరెడ్డి సిఆర్డిపి ఫైనాన్స్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఏపిఎంలు గంగార్జునా ఖాదరవల్లి డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

## కే సి లక్ష్మయ్య 6వ వర్ధంతి

కలసపాడు మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉపాధ్యాయులు గా ఉంటూనే కడప జిల్లా ఎమ్మార్పీఎస్ ఫౌండర్గా ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ కోర్ కమిటీ సభ్యులుగా ఉన్న కేసీలక్ష్మయ్య, మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో జాతి లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ కోసం తన చివరి శ్వాస వరకు విశేష కృషి చేసిన పోరాట యోధుడు కీర్తిశేషులు కేసి లక్ష్మయ్య 6వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని కడప జిల్లా దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు సి ఓబయ్య, ఏపీ ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి ఒద్దేపోగు యోహాను మాట్లాడుతూ జిల్లాలో దళితుల హక్కుల కోసం ప్రత్యేక కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కాశీనాయన మండల దళిత వేదిక మండల అధ్యక్షుడు చిన్నగురప్ప, సిపిఐ బికోదూరు మండల కార్యదర్శి వై ప్రసాద రావు, పోరు మామిల మండల ఏపీ దళిత వేదిక నాయకులు యల్. ఆనంద్ , దళిత వేదిక నియోజక నాయకుడు కావడి కొండయ్య పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేద్దాం మండలాన్ని అభివృద్ధి చేద్దాం

### - అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



కురబలకోట,మేజర్ న్యూస్ : సమన్వయంతో పని చేసి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని పురుగుల కోట మండల అధికారులకు అన్న మయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలు, సానుభూతి పరుల పెన్షన్స్ కక్షపూరి తంగా తీసివేశారన్నారు.వాటిని పునరుద్దరించాలని అధికారులను కోరారు. జులై నెల పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులను కలుపుకు పోవాలని సూచించారు.మండలంలోని ప్రతి గ్రామం లో పారిశుధ్యం,వీధి లైట్ల పర్యవేక్షణ సక్రమంగా చూడాలన్నారు. గత ప్రభుత్వం తరహా లో ప్రభుత్వ ఉద్యోగులపై వేధింపులు ఉండవని, స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించు కోవచ్చునన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ఆయనతో పాటు వెంకట రెడ్డి,ఉత్తరాది శ్రీనివాసులు, సదాశివ, గుడేహరి, అశోక్, విశ్వనాథ్, తెట్టు ఉపసర్పంచ్ బొగ్గు భాస్కర్, కేసీ మురళి, శంకర్ రెడ్డి, జీవరత్నం, సూరి, మల్లికార్జున, మహేష్, అంజి, బాలకృష్ణ రెడ్డి, నరసింహులు, మణి, కేసీ రామ చంద్ర, నాగరాజరెడ్డి, అమర, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టాప్ డైయేరియా సీజనల్ వ్యాధులపై ప్రత్యేక సమావేశం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ డైయేరియా నివారణపై ముందస్తు జాగ్రత్త గా జులై1 నుంచి ఆగష్టు 31 వరకు స్టాప్ డైయేరియా క్యాంపెయిన్ చేపడు తున్నట్లు మండల పరిధిలోని కల్లూరు పిహెచ్సీ వైద్యాధికారి డా శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రామాంజనేయ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల టాస్క్ ఫోర్స్ కమిటీ పంచాయతీ కార్యదర్శులు ఆరోగ్య, అంగన్వాడీ సూపర్ వైజర్స్ తో కూడిన సమావేశంలో డా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అతిసార వ్యాధి నుండి పిల్లలను రక్షించాలి అని శుభ్రమైన సురక్షితమైన త్రాగునీటిని వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మరుగుదొడ్లును ఉపయోగించుకోవాలి చేతులు శుభ్రంగా కడుగు కోవాలి అతిసార వ్యాధికి అత్యంత ప్రభావవంత మైన చికిత్స ఓఆర్ఎస్ జింక్ అని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో డైయేరియా నివారించాలని కోరారు. యమ్పిడిఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా డెంగీ జ్వరాలపై జాగ్రత్తగా ఉండాలి అని దోమలు పెరగకుండ చూడాలి అని ప్రభుత్వ ప్రైవేట్ హాస్టల్లో పరిశుభ్రత పాటించి నీటిట్యాంక్లను మూతలను గ్రామాలలో మంచి నీటి పైపులైన్లను గమనిం చి ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామమోహన్ రెడ్డి మునిరెడ్డి సూపర్ వైజర్స్ బిప వరప్రసాద్ మాధవరెడ్డి చంద్రకళ అంగన్వాడీ సూపర్వైజర్స్ కళావతి ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## అతిసారపై అవగాహన



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో అతిసార వ్యాధిపై తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం వసతిగృహంలోని విద్యార్థినిలకు అతిసార వ్యాధి వచ్చినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నీషా మాట్లాడుతూ దోమల నియంత్రణ, వాటి వల్ల వచ్చే వ్యాధులు, లక్షణాలు గురించి అవగా హన కల్పించారు. శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతపై సిహెచ్ఓ వెంకట రత్నం విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఏఎన్ఎంలను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్ష్మి, హాస్టల్ వార్డెన్ సుజాత పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీలోని జడ్పీ బాలికల హై స్కూల్లో 2023-24 సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు వచ్చేందుకు ఉత్తమ బోధనను అందించిన ఉపాధ్యా యులకు శుక్రవారం మానవత సంస్థ ఆధ్వర్యంలో దుశ్శాలవాలతో సన్మానిం చారు. కార్యక్రమంలో సీఐ సూర్యనారా యణ, హెచ్ఎం భాస్కర, మానవత సంస్థ సభ్యులు ఎన్.కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, ఆదిత్య ప్రసాద్, వెంకటరెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు కాపాడాలి

## సంఘం నేతలు రఘురామనాయుడు, రమేష్‌కుమార్



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: కొంతకాలంగా రాష్ట్రంలో ఐఏఎస్‌ల నుండి ఆఫీస్ సబార్డినేట్ల వరకు రావాల్సిన ఆర్థిక ప్రయో జనాలు అందక పని భారం పెరిగి ప్రజలలో ఉద్యోగులు ఉపాధ్యా యులు ఆత్మాభిమానం దెబ్బ తినేలా ఉన్నాయని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి రఘు రామనాయుడు, జిల్లా అధ్య క్షులు ఎమ్ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం తమ సంఘం కార్యాలయం నుండి సుమారు 500 మంది ఉద్యోగులతో ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు వితిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఇటువంటి దయనీయ స్థితిలో ఉన్నారని వారి కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ఏకైక నాయకుడు తమ సంఘం, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఆర్.సూర్య నారాయణ ఉద్యోగుల హక్కులను కాపాడడానికి పిడికిలి బిగించి గొంతెత్తారని తెలిపారు శారీరకంగా మానసికంగా కుటుంబ పరంగా అనేక తప్పుడు కేసు లు పెట్టి వేధించారని అన్నారు దీంతో తమకు మానసిక వేదనకు కలిగిం చిందన్నారు. కావున తమ నాయకుడిపై పెట్టిన అక్రమ కేసులన్నీ బేషరతుగా ఎత్తివేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కడప ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ట్రెజరరు చంద్ర శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కడప సిటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ప్రొద్దు టూరు తాలూకా అధ్యక్షులు ప్రభాకరరావు, కమలాపురం తాలూకా అధ్యక్షులు ఓబులేసు, జమ్మలమడుగు తాలూకా అధ్యక్షులు రాజ శేఖర్, సిద్ధవటము తాలూకా అధ్యక్షులు మురళీకృష్ణ వారి తాలూకాల కార్య వర్గ సభ్యులు, వివిధ శాఖా ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# ఆకాశానంటుతున్న కూరగాయల ధరలు

## నేటట్టులేం తినేటట్టు లేమంటున్న సామాన్య ప్రజలు



మైలవరం మేజర్ న్యూస్ మైలవరం మండలంలోని పలు గ్రామాలలో కూరగాయల ధరలు మార్కెట్లో ఒక్కసారిగా పెరిగి పోవడంతో సామాన్యులకు భారంగా మారింది వారం రోజుల వరకు మార్కెట్లో సామాన్య ధరలు ఉండేవి. ప్రస్తుతం అధిక ధరలు కావడం ప్రజలకు పెను భారంగా మారింది. కూర గాయలు అన్నవి నిత్యవసర వస్తువు కనుక ప్రతి ఒక్కరు విక్రయించా ల్సిందే. ప్రస్తుతం కూరగాయల ధరలు మార్కెట్లో ఇలా ఉన్నాయి. కిలో టమోటా వంద రూపాయలు క్యాబేజీ 60 రూపాయలు దొండకాయలు 60 రూపాయలు వంకాయలు 80 రూపాయలు బెండకాయలు ?80 80 రూపా యలు చొప్పున మార్కెట్లో ధరలు పలుకుతున్నాయి. కూరగాయల ధరలకు రెక్కలు రావడంతో కూరగాయల ధరలు తట్టుకోలేక కొనలేక, తిన లేక, ఇంటి పెరటి లో కూరగాయల మొక్కలు నాటుకొని ఉదయం బడికి పోయే ముందు మరియు బడి నుంచి ఇంటికి వచ్చిన తరువాత మొక్కలకు నీళ్లు పట్టుకుం టున్న గడ్డంసంతోష్ కుమార్.6.వ తరగతి, వద్దిరాల ప్రభుత్వ హైస్కూల్ (విద్యార్థి)గత వారం రోజులు క్రితం మార్కెట్లో ఈ ధరల్లో సగం మాత్రమే ఉండేవి ప్రస్తుతం మార్కెట్లో కూరగాయల ధరలు అధికంగా ఉండ డంతో వినియోగదారులకు పెను భాగంగా మారిందని చెప్పవచ్చు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన లారీ

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ కడప రాయచోటి జాతీయ రహదారిలో ని గువ్వల చెరువు ఘాట్ రోడ్డు నాలుగో మలుపు వద్ద ఆగి ఉన్న లారీలను మరొక లారీ ఢీ కొట్టడంతో లారీ పూర్తిగా దెబ్బతినిపోయింది. ఈ ప్రమాదం లో డ్రైవర్ కు గాయాలుఅయ్యాయి. వివరాల్లోకెళితే గువ్వల చెరువు ఘాట్ నాలుగో మలుపు వద్ద ఘాటు ఎక్కే వాహనానికి ఎదురుగా వచ్చే రెండు లారీలు ఆగి ఉండగా రాయచోటి వైపు నుంచి వచ్చే మరో లారి ఆగి ఉన్న లారీ నీఢీకొనడంతో ప్రమాదం జరిగింది. దీనితో అటుగా వెళుతున్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. బస్సులకు ఇలాంటి ప్రమాదం జరిగి ఉంటే ఎంతో మంది ప్రాణ స్టం జరిగే దని ప్రజలు చర్చించుకుం టున్నారు. గాయపడ్డ లారీ డ్రైవర్ను చికిత్స నిమిత్తం రూమ్స్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రవీణ్ కుమార్‌కు వైవీయూ డాక్టరేట్



కడప వైవియూ మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం ప్రభుత్వ పాలన శాస్త్రం పరిశోధ కుడు ప్రవీణ్‌కుమార్ చాబోలికు వైవీయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. విశ్వ విద్యాలయం రాజనీతి శాస్త్రం ప్రభు త్వ పాలనా శాస్త్రం ఆచార్యులు జి. పార్వతీ పరవేక్షణలో ఇంపాక్ట్ ఆఫ్ డీసెం ట్రలైజేషన్ ఆన్ సర్వీస్ డెలివరీ సిస్టం ఏ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ విలేజ్ సెక్రటే రి యట్ ఇన్ కర్నూలు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశం పైన పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని ప్రవీణ్ కుమార్ చాబోలి విశ్వవిద్యాలయ పరీక్షలు విభాగానికి సమర్పించారు. ఉప కుల పతి ఆచార్యులు చింత సుధాకర్ మార్గదర్శకంలో నిర్మితులైన నిపుణుల బృందం పరిశోధకుడు ప్రవీణ్‌కుమార్ చాబోలి రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉందంటూ ధృవీకరించారు. ప్రవీణ్ కుమార్ చాబోలి పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన పత్రా లు సమర్పించారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ చాబోలికు డాక్టర్ ప్రొసీ డింగ్స్ ను పరీక్ష నిర్వహణ అధికారి డాక్టర్ నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కు వైవియూ కులసచివుల ఆచార్య వెంకట సుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్.రఘునాథ్‌రెడ్డి, రాజనీతిశాస్త్రం ప్రభుత్వపాలన శాస్త్రం సహాఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధనావిద్యార్థులు అభినందించారు.

# పివి నరసింహారావు తెలుగు బృహస్పతి

## - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: మాజీ ప్రధాని పివి నర సింహా రావు తెలుగు బృహ స్పతి, ఆర్థిక మాంత్రికుడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. పివి నరసింహా రావు జయంతి సందర్భంగా వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. బహుభాషా కోవిదుడు, బహు ముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు పివి అని తులసిరెడ్డి అన్నారు. క్లిష్ట సమయంలో ప్రధానమంత్రి పదవి స్వీకరించి, ప్రభుత్వాన్ని సమర్థ వంతంగా నడిపార న్నారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి, దేశాన్ని సంక్షోభం నుండి కాపాడిన అపర చాణక్యుడు, ఆధునిక భారత నిర్మాత పివి నరసిం హారావు అని అన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, అమ ర్నాథరెడ్డి, ఉత్తన్న, చెన్నకేశవ, బద్రీ, రవి, నాగ, శ్రీను, బాషా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పుదుచ్చేరి నిట్ ఇంటర్న్‌షిప్‌కు మిట్స్ విద్యార్థుల ఎంపిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళా శాల) నందు ఎలక్ట్రికల్ అండ్ ఎల క్ట్రా నిక్స్ ఇంజనీరింగ్ రెండవ మూడవ సంవత్సరం చదువు తున్న 11 మంది విద్యార్థులు పుదు చ్చేరిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంటర్న్‌షిప్ కు ఎంపిక యినట్లు అందులో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ అన్నారు.ఈ ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులు పవర్ ఎలక్ట్రానిక్స్ మరియు హై ఓల్టేజ్ ల్యాబ్‌లో పనిచేస్తారన్నారు. ఈ విద్యార్థులు 45 రోజుల పాటు ఈ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొంటారని ఆయన అన్నారు. ఎంపికయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్‌చౌదరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ పవన్ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# రాయలసీమ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి

## రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి రాయలసీమలోని ప్రాజెక్టుల ను వెంటనే పూర్తి చేసి కరువు, వలసలు, ఆత్మహత్య లు, నిరుద్యోగాన్ని నివారించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపి) రాష్ట్ర కార్యదర్శి ఎన్ రవిశంకర్ రెడ్డి కోరారు శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర సభ్యు లు అక్బర్ అధ్యక్షతన నగరంలోని కాగితాల పెంటలో ఉన్న కార్యాలయంలో రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది దీనికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ రవి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సీమ ప్రాంతాన్ని నిర్లక్ష్యానికి గురి చేశారని వాపోయారు 14 సంవత్సరాలు టిడిపి ప్రభుత్వం, చంద్రబాబు రాయల సీమ పై వివక్ష చూపుతున్నారు మండిపడ్డారు సీమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుకడప స్టీల్ ప్లాంట్ ను వెంటనే ప్రారంభించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించా లని ఆయన అన్నారు అదేవిధంగా రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగు ల కోసం కొత్త కొత్త ప్రాజెక్టులను తీసుకువచ్చి ఉపాధి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మక్బూల్ బాషా, ఆంజనేయులు, మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీదేవి, గంగులమ్మ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, ప్రసాద్, రమేష్, బాల చెన్నయ్య, రైతు సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, మునిరెడ్డి, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం నాయకులు వెంకటేష్, రాయలసీమ ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు గంగన్న, రమ్య నాయుడు. పుచ్చలపల్లి సుందరయ్య నగర్ కాలనీ కార్యదర్శి శ్రీనివాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించండి - ఆరోగ్యంగా ఉండండి



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు శుక్రవారం బద్వేలు మండలం తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎత్తిరాజుపల్లి నందు జరు గు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ భాగంలో ఎత్తిరాజు పల్లి గ్రామమును దర్శించి, మాతా శిశు సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత పర్యవేక్షించడమైనది. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సరైన సమయములో వైద్య పరీక్షలు గర్భిణీ స్త్రీలు వ్యాధి నిరోధక టీకాలు, చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు, ఇప్పించుట వలన చిన్నపిల్లల్లో వచ్చు వ్యాధులు నివారణ చేసుకోవచ్చని పేర్కొనడమైనది.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు పోషకాహారం గురించి మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం గురించి మరియు ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ గురించి వివరించడమైనది, అడల్ట్ బిసిజి వ్యాక్సిన్, 108,102 వెహికల్, ప్రాముఖ్యతను గురించివివరించడమైనది గ్రామం నందు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత,నీటి ద్వారా వచ్చు అంటువ్యాధులైన డయో రియా కేసులపై కీటక జనని వ్యాధుల మలేరియా, డెంగు జ్వరాలు పైన ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన అవగాహన కల్పించడమైనది. కార్య క్రమంనందు బి.వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ వి.జనార్ధన్, శ్రీరాము లయ్య, హెల్త్ అసిస్టెంట్ మహాలక్ష్మి ఏఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హర్షిత, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి,104 సిబ్బంది ఓబులయ్య,కుమార్ పాల్గొన్నారు.

# 30న రోటరీ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్, రోటరీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఆదివారం రోటరీ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్ గా తాను, రోటరీ పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరగనుందని టరీ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్ గా 2024ఒ25 సంవత్సరానికి ఎన్నికైన సాధు గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన స్థానిక రెడ్ల కళ్యాణమండపంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో గుంటూరు కు చెందిన మాజీ వరల్డ్ రోటరాక్ట్ ఛైర్ రవి వడ్లమాని, జోనల్ అధికారులు విచ్చేయనున్నారని వివరించారు. తనతో పాటు అసిస్టెంట్ గవర్నర్ గా మల్లికార్జున, జిల్లా ఛీఫ్ సెక్రటరీగా జాకీర్ అహ్మద్, రోటరీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాల సూర్యారావు, శ్రీధర శర్మ నియమితు లవుతున్నారని తెలిపారు.

# భూసార పరీక్షతో అధిక దిగుబడి

**వ్యవసాయ సహాయ సంచాలకులు ఏవి నరసింహరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: పంట పొలాలను భూసార పరీక్షలు చేయిస్తే అవసరమైన పోషకాలను అందివచ్చని, అధిక దిగుబడులు సాధించవచ్చని పులివెందుల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఏవి నరసింహరెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్, సిబ్బందితో కలిసి తాళ్లపల్లె రైతు భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష, ఎరువుల వాడకం, కలిగే లాభాలను తెలియజేశారు. రైతుల పొలాల్లోని మట్టిని పరిక్ష చేస్తే భాస్వరం, పొటాషియం, నత్రజని వంటి మూలకాల నిష్పత్తి తెలుస్తుందన్నారు. భూసారంపై రైతులకు అవగాహన అవసరమన్నారు. సాగుకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనప్పుడు భూసార పరీక్ష ద్వారా ఎరువులు, లోపించిన పోషకాలు అందివచ్చన్నారు. మట్టి నమూనాల సేకరణంతరం పరిక్ష ఫలితాలకు అనుగుణంగా ఎరువుల మోతాదు వేస్తే అధిక దిగుబడులు, ఖర్చు తగ్గుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నరికి చంపిన గుర్తు తెలియని కసాయి

**మొదటి పేజీ తరువాయి**



భారతి మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. హత్య జరిగిన ప్రదేశంలోని పూరిపాక వద్ద వదిలేసిన లుంగీ, సెల్ ఫోన్, చెప్పులు, హెల్మెట్, బీడీకట్ట, పడి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అయితే భారతిని హత్య చేసింది ఆమె భర్త లేక మరేవరయినా చేశారా అన్నది ఇంకా తెలియ రాలేదు. భారతి భర్త గణపతి పరారీలో ఉండడంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. కేసును విభిన్న కోణాల్లో లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సద్గురుడు మీడియాకు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని సీఐ చెప్పారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన ముస్తాక్ హుస్సేన్



రాయచోటి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్‌కు ఆహ్వానం అందడంతో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ ను చాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర హోం మినిస్టర్ వంగలపూడి అనితను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుని ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన బంగారు షాపుల అసోసియేషన్ నేతలు

**శాలువాతో,పూల బొకేతో సత్కరించి మంత్రికి హార్దిక శుభాకాంక్షలు**



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాయచోటి పట్టణంలోని బంగారు షాపుల అసోసియేషన్ నేతలు, స్వర్ణకారుల సంఘం నేతలు రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో,పూల బొకేతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బంగారు షాపుల యజమానులు, స్వర్ణకారులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న నాయకుల లాగా తన నైజం ఉండదని,మాట చెప్తే వెనక్కు తీసుకునే అలవాటు లేదని,బంగారు షాపుల యజమానులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుంటానన్నారు. అలాగే స్వర్ణకారుల సమస్యలను కూడా పరిష్కరించినందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బంగారు షాపుల అసోసియేషన్ అధ్యక్షులు ఇర్షాద్ అలీఖాన్, ఉపాధ్యక్షులు జానకిరామ్, సభ్యులు సయ్యద్, ఖాదర్ హుస్సేన్, అల్లాబకష్, షబ్బీర్ కొత్త సుదర్శన్, చలపతి, రియాజ్, అన్వర్, మున్నా, రాఘవ,బాలాజీ,స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు అలీ భాష,బాబు,సూరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధి, సహకారం అందిస్తా

**మొదటి పేజీ తరువాయి**

పూర్వవైభవం సంతరించుకుంటుందని,ప్రజల కు మరింత మంచి జరుగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి మోహన్, పసుపులేటి వినోద్ కుమార్,రామ్మూర్తి నాయుడు,మార్పురి నాగార్జున బాబు, షంషీర్,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి,రాధమ్మ,శీను నాయక్,జెసిబి మధుసూదన్ రెడ్డి, 31వ వార్డు ఇంచార్జ్ రామకృష్ణ, కప్పల శ్రీరాములు, తిమ్మరాయుడు, జీవీ నాయుడు,మేజారి సదాశివ,రాజ్ కుమార్,బీసీ రామకృష్ణ,ఏ-వన్ డ్రైవింగ్ స్కూల్ రఫీ,భూసాని కురవపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలకు తెలుగుదేశం నాయకులు పాదయాత్ర



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం నుండి తిరుమలకు పాదయాత్రగా తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం బయలుదేరారు మైదుకూరు శాసనసభ్యునిగా పుట్టా సుధాకర్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారని తిరుమలకు బయలుదేరుతున్నామని భోగా వీరయ్య చల్ల వీరన్న దేవరకొండ సురేంద్ర దాసరి మధుసూదన్ రావు తుర్ర ఈశ్వరయ్య అందరూ శుక్రవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాస రెడ్డి సాంబశివారెడ్డి మేకల సుధాకర్ బోలా శ్రీనివాసులు రఘురామయ్య తదితరులు. పాదయాత్ర జయప్రదం కావాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని దగ్గర ఉండి సాగనంపారు.

# హత్యరాల పవిత్రతకు పంగనామాలు

**మొదటి పేజీ తరువాయి**

ఉందో ఇస్తే అర్థం చేసుకోవచ్చు. అలాగే భక్తుల స్నానాల ఘాట్ వద్ద ఎక్కడ చూసినా అపరిశుభ్రత తాండవిస్తూ అసలు ఇది పవిత్ర పుణ్యక్షేత్రమైన అనే పరిస్థితి కనిపిస్తుంది. మరి ఉత్సవాల సమయంలో లక్షలాది రూపాయలు వేలంపాటలు ఆర్జిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకుంటున్న వారికి మరి ఈ దారుణమైన పరిస్థితి ఎందుకు కనిపించడం లేదో భక్తులకు కూడా అంతు పట్టడం లేదు. ఇంత దుర్భరంగా భక్తులు స్నానమాచరించి పవిత్రంగా చూసుకునే జలాలలో గృహాలలో , మరుగుదొడ్లలో వినియోగించే నీరు కలుషితమవుతున్న మరి ఎవరు నోరు మెదపకపోవడం చూస్తుంటే కావాలనే ఆలయ ప్రతిష్టను బ్రష్టు పట్టించేందుకే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పవిత్ర జలాల్లో అశుద్ధపు నీరు

హత్యరాలలో భక్తులు ఎంతో పవిత్రంగా భావించే గంగాజలాలలో చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారి నివాసాల నుండి అశుద్ధపు నీరు కలుషితమవుతూ ఆలయ పవిత్రత ను మంట కలుపుతుంది. ఆలయానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా ఇక్కడ స్నానమాచరించి, ఆ నీటిని ఇంటికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ఈ నీటిలో మరుగుదొడ్ల నీరు కలుషితమవుతూ ప్రవహిస్తూ ఉండడం చూస్తుంటే ఆలయ అధికారులు, పెద్దలు మరి భక్తుల మనోభావాలకు ఏ విధంగా విలువ ఇస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. మరి ఇంత పవిత్రమైన నీటిలో ఇటువంటి అపవిత్ర కార్యక్రమాలు జరుగుతుంటే మరి ఎందుకు స్పందించడం లేదో ఎవరికి అంతు పట్టకుండా ఉంది. ఆలయ పరిసరాలలో కూడా అపరిశుభ్రత రాజ్యమేలుతున్న మరి హత్యరాల పుణ్యక్షేత్రాన్ని కేవలం బ్రహ్మోత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయాల్లో గాలికి వదిలేసారా అని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ పెద్దలు స్పందించి ఆలయ పవిత్రతను కాపాడాలని, అలాగే భక్తులు స్నానమాచరిచే జలాలలో అశుద్ధపు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని, స్థానాల గట్ట వద్ద ఉన్న అపరశుభ్రతను తొలగించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. పవిత్ర జలాలు ముందుకు పారే విధంగా ఉంటే ఎటువంటి ఇబ్బంది లేదని, కానీ హత్యరాలలో ఉన్న జలాలు ముందుకు సాగవని, కాబట్టి ఈ జలాలలో ఎటువంటి అశుద్ధపు నీరు,



అపరిశుభ్రత నీరు చేరినా ఇక్కడ స్నానమాచరించే భక్తులకు మాత్రం ఇబ్బందులు తప్పవని, ఇబ్బందులతో పాటు పవిత్రత కోల్పోవాల్సి వస్తుందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### శివ భక్తులుగా మాకు ఇదేమి కర్మ

శివ భక్తులుగా తాము హత్యరాలలో దర్శనం కోసం వచ్చి పక్కనే ఉన్న స్నానాల కట్ట వద్ద స్నానమాచరించడం భక్తులకు గొప్ప వరమని, కానీ ప్రస్తుతం ఆ స్థానాల పవిత్ర నీటిలో అశుద్ధ నీరు కలుషితం అవడం చూస్తుంటే శివ భక్తులుగా తమకు చాలా బాధగా ఉందని, పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగడం బాధగా ఉందని, భక్తుల మనో భావాలను దెబ్బతీస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని శివ భక్తులు హెచ్చరిస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని ఆలయ పవిత్రతను, స్నాన ఘటల వద్ద ఉన్న అపరిశుభ్రతను తొలగించాలని లేనిపక్షంలో భక్తులే ఆలయ పవిత్రను కాపాడవలసి వస్తుందని పలువురు భక్తులు ఆవేదతో కూడిన హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మరి చూడాలి ఆదాయమే కాకుండా భక్తుల మనోభావాలను కూడా అధికారులు ఆలయ పెద్దలు దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకుంటారో లేక ఆదాయమే కావాలి కానీ భక్తుల మనోభావాలు, ఆలయ పవిత్రత తమకు అక్కర్లేదని మిన్నకుండిపోతారో.

## ఏఎస్ఐ నరసింహులు సేవలు మరువలేనివి

### మలిశెట్టి సుబ్బరాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ సమాజంలో పోలీసు వ్యవస్థ, అందులో పని చేస్తున్న పోలీసు అధికారులు, పోలీసులు శక్తివం తమైన వారని, నిజా యితీగా పని చేస్తే అందరి మన్ననలు పొందవచ్చని ఏఎస్ఐ నరసింహులు నిరూ పించారని, అలాంటి అధికారి పదవి విరమణ చేయడం బాధా కరంగా ఉన్న ఆయన సేవలు గుర్తించుకుంటూ మరింత మంది ఆయన అడుగు జాడల్లో విధులు నిర్వహించాలని సీనియర్ జర్నలిస్టు మలిశెట్టి సుబ్బరాయుడు తెలియ జేశారు. శుక్రవారం ఏఎస్ఐ నరసింహులు ఈనెల 30వ తేదీన పదవీ విర మణ చేస్తున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మలిశెట్టి సుబ్బరాయుడు మాట్లాడుతూ నీతి, న్యాయం వైపు నిలిచి నట్లైతే సమాజం సుభిక్షంగా ఉంటుందనీ, ఏఎస్ ఐ నరసింహులు నాకు తెలిసి నంతవరకు నీతి న్యాయంగా ఉంటూ బాధితుల సమస్యలు వెంటనే పరిష్క రించే వారనీ, ఆయన మంచితనంతో ఉన్నతాధికారులు, ఇతర అందరి మన్ననలు పొందగలిగారన్నారు. ఏఎస్సై నరసింహులు ఈనెల 30న పదవి విరమణ చేయనున్న సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మలిశెట్టి సుబ్బ రాయుడు మలిశెట్టి చిన్నయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు ట్రాన్స్పోర్ట్ మాజీ డైరెక్టర్ గుల్జార్ భాష మాట్లాడుతూ ఏఎస్ఐ నరసింహులు మంచితనంతో పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. రాజంపేట మున్సిపాలిటీ తెలుగుదేశం ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తే శాంతి భద్రతలు సజావుగా సాగుతాయన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ క్రియాశీలక సభ్యురాలు మలిశెట్టి నాగరత్నమ్మ, ఎం. వెంకట సుబ్బయ్య, మన్నూరు సంజీవి పాల్గొన్నారు.

## విషం పెట్టి తల్లిదండ్రులను హతమార్చిన కుమారుడిని శిక్షించాలి

### సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ విజ్ఞప్తి




మదనపల్లె, మేజర్ న్యూస్ : జిల్లాలోని వీరబల్లి మండలం, గుర్రప్పగారి పల్లె పంచా యతీ, కొత్తపల్లెలో గురువారం ఉప్పు తోళ్ల సుబ్బన్న (75),ఉప్పుతోళ్ల నాగమ్మ (70) వారి చిన్న కుమారుడు రమణయ్య,కోడలు కళావతి ఆస్తి కోసం ముష్టి చెక్క,బెల్లం నూరి బలవంతంగా ఉప్పుతోళ్ల సుబ్బన్న,ఉప్పుతోళ్ల నాగమ్మ లకు తినిపిం చారు. ఈ విషయం తెలుసుకొన్న స్థానిక గ్రామస్థులు, బంధు వులు 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో పోలీసులకు సుబ్బన్న,నాగమ్మ తమ చిన్న కుమారుడు,కోడలు బల వంతంగా విషం తినిపించారని చెప్పారని గుర్తు చేశారు. ఈ క్రమంలో మొదట నాగమ్మ,సుబ్బన్నలు మరణించడం జరిగిందని పత్రికల ద్వారా తెలుసు కున్న సంఘటనపై ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రుల మరణానికి కారణమైన చిన్న కుమారుడు రమణయ్యను,కళావతిని కఠినంగా శిక్షించాలని తెలియ జేశారు. నానాటికి తరిగి పోతున్న మానవ విలువలు మరియు నైతికవిలువలు, కుటుంబ బాంధవ్యాలు కనుమరుగు కావడం చూస్తుంటే ఆందోళన కలిగిస్తోం దన్నారు. కార్యదర్శి కరుణాకర్, కోశాదికారి ఉస్మాన్ సాహెబ్, గౌరవాధ్య క్షులు ముని రత్నమయ్య, ఉపాధ్యక్షులు జగన్మోహన్, శకుంతలమ్మ, ఆర్గనైజర్ కృష్ణమూర్తి, కృష్ణ కుమార్ ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులను శిక్షించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఒక చెట్టు అమ్మ కోసం



రాజంపేట మేజర్ న్యూస్ పర్యావరణ సమ తుల్యం పాటించడానికి భారత దేశ ప్రతి పౌరుడు తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలి నరేంద్ర మోడీ పిలు పును ప్రతి ఒక్కరు పాటించా లని పోతుగుంట రమేష్ నాయుడు తెలియ జేశారు. శుక్రవారం రాజంపేటలోని మన్నూరు ప్రభుత్వ హై స్కూల్ ఆవరణ నందు అమ్మకోసం ఒక చెట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపి మేరకు ప్రతి పౌరుడు ఒక చెట్టు నాటాలి తన తల్లి పేరు మీద అలాగే దానిని సంర క్షించాలి అని పిలుపునివ్వడం కారణంగా నేడు భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి జూన్ 23 నుండి వారి జయంతి జులై ఆరు వరకు ప్రతి ఒక్కరు కూడా ఒక చెట్టును తమ తల్లి పేరు మీద నాటి సంరక్షించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు నివ్వడం జరిగింది పర్యావరణం సమూల్యం దెబ్బతిన్నది కారణంగా భారత దేశంలో ఈ సంవ త్సరం ఎన్నడూ లేని విధంగా 50 డిగ్రీల పైన ఎండలు మనం చూసాము. ప్రతి పౌరుడు కూడా ఒక చెట్టును నాటి దానిని సంరక్షించినప్పుడే వాతావరణ సమతుల్యం దెబ్బతినకుండా ఉంటుందని అప్పుడే బావి తరాల ప్రజలకు మంచి వాతావరణం మంచి గాలి దొరుకు తుందని అన్నారు కావున ప్రతి పౌరుడు కూడా తమ వంతు బాధ్యతగా వారి వారి ఇండ్ల దగ్గర గాని ప్రభుత్వ పాఠశాలలు ఖాళీ మైదానాలు కానీ ఎంచు కొని ఒక చెట్టు నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టపోగల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్య బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ బిజెపి నాయకులు కే శ్రీనివాసులు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం జన్యు పరం గా సంక్రమించే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి అత్యంత ప్రమాదకం మని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టు సిడిపిఓ రాజేశ్వరి సూచించారు. శుక్రవారం చిట్వేల్ మండలంలోని గట్టుమీద పల్లి ఎస్టీ కాలనీలో సికిల్ సెల్అనీమియా వ్యాధిపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడి పిఓ రాజేశ్వరి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి అత్యంత ప్రమాదకరమని, వంశపారపర్యంగా సంక్రమించే ఈ వ్యాధి పట్ల ప్రజలు ప్రత్యేకించి మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వ్యాధి ఉన్న ప్రజల్లో తీవ్రమైన నొప్పులు రావడం, తరచుగా జ్వరం రావడం, ఆయాసం, కొన్నిసార్లు హార్ట్ స్ట్రోక్, కాళ్లు చేతులు పడిపోవడం, కంటి రెటీనా దెబ్బ తినడం, కిడ్నీ సమస్యలు, లంగ్స్ లో ఇన్ఫెక్షన్స్ వల్ల శ్వాస తీసుకోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ప్రత్యేకించి ఎర్ర రక్త కణాల జీవితకాలం పడిపోయి రోగనిరోధక శక్తి తగ్గిపోవడంతో అనేక జబ్బులు వ్యాధిగ్రస్తునిపై ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హిమోగ్లోబిన్ పరీక్ష చేసుకుంటూ శరీరంలో ఉండాల్సిన హిమోగ్లోబిన్ కంటే తక్కువ రక్తం ఉన్నట్ల యితే హెచ్‌బి పెరగడానికి మంచి ఆహారం తీసుకోవడంతోపాటు తరచుగా వైద్యున్ని సంప్రదించాలన్నారు. ప్రజలకు అత్యంత అందుబాటులో ఉండే ఆశ ,ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్‌కు తరచూ వారి సమస్యను తెలపాలని కోరారు. ఏది ఏమైనా కొన్ని కోట్లు వెచ్చించిన ఒక్కోసారి మన శరీరం మాట వినదు కాబట్టి ముందస్తుగానే ఆరోగ్యంగా జీవించడానికి కావలసిన మంచి ఆహార పదార్థాలు తినడంతో పాటు తరచు వైద్యుని సలహాలు పాటించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో ఐసిడిఎస్ గ్రేడ్ 2 సూపర్వైజర్ సురేఖరాణి, గట్టు మీదపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమ, ఉపాధ్యా యు రాలు వసంత, అంగన్వాడి వర్కర్ వెంకటసుబ్బమ్మ ఆ గ్రామ మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ

### మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్త ర్వుల మేరకు వృద్ధాప్య వితంతు, చేనేత కల్లుగీత కార్మికులు, మత్స్య కారు లు, ఒంటరి మహిళా చర్మకలాకరులు హిజ్రా. హెచ్ఐవి డప్పు కళాకారులు వివిధ కళాకారుల పెన్షన్ జూలై-2024 నెల నుండి 3000 నుండి 4000 రూపాయలకు వికలాంగులకు కుష్టువ్యాధి గ్రస్తులకు 5000 నుండి 6000 రూపాయలకు, పక్షవాతం ద్వారా కుర్చీకి పరిమితమైన వారికి 5000 నుండి 15000 రూపాయలకు కిడ్నీ, లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ వారికి 5000 నుండి 10000 రూపాయలకు పెంపుదల చేసియున్నారు. కలెక్టర్ ఆదేశాల అనుస రించి మున్సిపల్ కమిషనర్ జి. రమణ రెడ్డి ఈ పెన్షన్ పంపిణీ విషయముపై సచివాలయ ఉద్యోగులు సచి వాలయ నోడల్ అధికారులతో ఈ రోజు సాయంత్రం 5:00 గంటలకు మీటింగ్ నిర్వహించి పెన్షన్ పంపిణీకి తీసు కోవాల్సిన సూచనలు తెలియ జేసినారు ఈ మొత్తాలను సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దనే జూలైవ తేది ఉదయం 6.00గం నుండి పంపిణీ చేయడం జరుగును, కావున లబ్ధిదారు లందరూ ఇంటి వద్దనే అందుబాటులో ఉండి పెన్సన్ తీసుకోవలసినదిగా తెలియజేయడమైనది. పెన్సన్ దారులు ఎవరూ సచివాలయం వద్దకు గానీ ఇతర కార్యాలయములకు గాని వెళ్ళనవసరం లేదని తెలియజేయడమైనది.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డిని సన్మానించిన బెస్త సంఘం నాయకులు

### - చత్రపతి శివాజీ చిత్రపటం బహుకరణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు ముంబై దుర్గా (దుర్గాప్రసాద్) ఆధ్వ ర్యంలో రాష్ట్ర రవాణా, క్రీడా సాంస్కృతిక శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిని బెస్త సం ఘం నాయకులు శుక్రవా రం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఇందులో భాగంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ముంబై దుర్గా మాట్లాడుతూ ప్రజల హితం కోరే నాయకుడు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అని, రాయచోటి నియోజక వర్గంలో మండిపల్లి కుటుం బానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై వారి శ్రేయస్సు కోసం పనిచేసే రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి కేటాయించడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. మండిపల్లికి మంత్రి పదవి కేటా యించినం దుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. కార్యక్రమంలో బెస్త సాధికార సమితి నాయకులు భాస్కర్, మల్లికార్జున బాబు, శ్రీపతి, ఎమ్మెస్ రాయుడు, దినేష్,శ్రీనాథ్ పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం



రామాపురం మేజర్ న్యూస్: టిడిపి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని టిడిపి నాయకుడు నీలకంఠరావుపేట ఉప సర్పంచ్ మహబూబ్బాషా అన్నారు మండలంలోని నీలకంఠరావుపేట మండల ప్రాథ మిక పాఠశాల తెలుగు ఉర్దూ మీడియాలో విద్యార్థులకు శుక్రవారం విద్యార్థు లకు బుక్స్ షూస్ బ్యాగులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వకుండా గోడలకు రంగులు వేయడం ఉపాధ్యాయులకు బాత్రూంలో ఫోటోలు తీయడం లాంటి పనులకు ఉపాధ్యాయులకు బ్రాందీ షాపుల వద్ద క్యూలైన్‌లో ఏర్పాటు లాంటి పనులు కేటాయించారనీ, మా ప్రభుత్వంలో చదువులు చెప్పడమే ఉపాధ్యాయులు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు తెలుగుదేశం మైనార్టీ నాయకులు నీయాజ్ సయ్యద్ ముహీద్ షఫీ రియాజ్ ఆసిఫ్ పాల్గొన్నారు.

## సేవా రంగంలో పివీఆర్ ముందంజ

### లయన్ కె.చిన్నపరెడ్డి



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: సామాజిక, వ్యాపార రంగాల్లో పీవీ ఆర్ సంస్థ ముందంజలో ఉందని ఇం టాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె చిన్నపరెడ్డి అన్నారు. స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన పివీఆర్ గ్రాండ్ ఇన్ రెసిడెన్సీని ఆయన లాంఛనంగా ప్రారంభించా రు ఈ సందర్భంగా చిన్న పరెడ్డి మాట్లాడుతూ గతంలో పెద్ద పెద్ద నగరాల్లో ఇలాంటి వసతి గృహాలు ఉండేవని పి వీఆర్ సంస్థ యజమాని పోతుల వెంకట్రామిరెడ్డి కడప నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు అనంతరం వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల పేరు తో గత 40 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, ఇప్పుడు ప్రజల సహకారంతో వ్యాపార రంగాల్లో కూడా రాణిస్తున్నామని తెలిపారు కష్టమర్లకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో పోతుల కుటుంబ సభ్యులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురౌతున్న కార్మికులు

### జాతీయ అధ్యక్షుడు తాండూరు దేవేంద్ర




కడప అర్బన్,మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురౌతున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ వాణిజ్య పరిశ్రమ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షుడు తాండూరు దేవేంద్ర అన్నారు. శుక్రవారం నగరంలోని వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు పాలకులు హామీలు ఇవ్వడమే తప్ప పరిష్కరించడం లేదన్నారు. కార్మికుల సంక్షేమానికి కోట్ల రూపాయలు లేబర్ ఆఫీసులో నిధులు ఉన్నప్పటికీ ఆ వర్గాలకు ఇవ్వడం లేదని చెప్పారు కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ అందడం లేదని చెప్పారు. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ సంఘంలో చేరాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె ఓబులపతి మాట్లాడుతూ లేబర్ కార్యాలయంలో కోట్ల రూపాయలు మురిగి పోతున్నాయని వాటిని ఖర్చు చేయక పోవడం శోచనీయమన్నారు. స్టేట్ ఇన్‌చార్జి కొన్నే పల్లె రెడ్డెయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కులు సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పారు ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం సుబ్బరా యుడు,ఉపాధ్యక్షుడు పి వెంకట సుబ్బయ్య, జిల్లా కార్యదర్శి రామయ్య,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు బిట్టి వెంకట రమణ, నాగరాజు, కె.సుబ్బరాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలోని పూడిక తీయించండి: జనసేన కో ఆర్డినేటర్



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని దొండపాడు రోడ్డులోని మురికి కాల్వలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రామ కృష్ణతో కలిసి జనసేన నియోజకవర్గం కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ పరిశీలించారు. అనంతరం అక్కడి ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువలో పూడికలు తీయక పోవడం వల్ల దుర్వాసనలతో దోమల అధికము కావడమే కాకుండా రోగాలకు గురవుతున్నామని వారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను సత్వరమే పరిష్కరించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని కమిషనరును కోరారు.

## క్రైస్తవులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఎమ్మెల్యే మాధవి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పాస్టర్లు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: నగరంలోని ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఇంటి వద్ద శుక్రవారం క్రైస్తవ ఇండిపెండెంట్ పాస్టర్లు తెలుగుదేశం పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందిన శుభ సందర్భంగా నగరంలోని క్రైస్తవ పాస్టర్లు గౌరవ పూర్వకంగా మాధవి రెడ్డిని కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ ఇండిపెండెంట్ పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు రెవ డా మల్లెం విజయ భాస్కర్ మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్ల సమస్యలను ఆమెకు వివరించారు. నారా లోకేష్ పాదయాత్ర లో కడపకు వచ్చినప్పుడు పాస్టర్లు కొంతమంది కలిసి క్రైస్తవ సమస్యల పై 28 అంశములతో కూడిన వినతి పత్రం అందించామని తెలిపారు అప్పట్లో నారా లోకేష్ క్రైస్తవుల హక్కులను సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చార న్నారు. అందులో భాగంగా ఎన్నికల ముందు క్రైస్తవుల కోసం పాస్టర్ల కోసం పొందుపరిచిన సూపర్ సిక్స్ హామీలను ఎమ్మెల్యే నెరవేరుస్తామ న్నారు. అందులో ముఖ్యంగా కమ్యూనిటీ హాలు, పాస్టర్స్ గౌరవ వేతనం, చర్చిల నిర్మాణాలు, క్రైస్తవుల నిధులు పక్కదారి పట్టకుండా క్రైస్తవులకు అందించే విధంగా కృషి చేయాలని కోరారు ప్రజల మన్ననలను అందుకునే విధంగా మీ పాలన సాగాలని ఆకాంక్షించారు అనంతరం పాస్టర్ జయంరాజు, పాస్టర్ పి.మహేష్, పాస్టర్ ఇశ్రాయిల్ ఆమె కొరకు ప్రార్థనలు చేశారు ఎమ్మెల్యే ను కలిసిన వారిలో సిస్టర్స్ హెప్సిబా, సిస్టర్ రాజకుమారి పాస్టర్ అబ్రహం, జాన్సన్, రాజన్న, దేవరాజు, ఐజక్, రవితేజ, క్రిస్టఫర్, జైపాల్, రమేష్, జాన్ పాల్, సాల్మన్ రాజు, సెల్వన్, నాగేంద్ర, రెడ్డప్ప, హరి, తదితరులు ఉన్నారు.

## క్రీడల అభివృద్ధికి కృషి

### మంత్రి రాంప్రసాద్ రెడ్డిని సన్మానించిన పుత్తా లక్ష్మిరెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని గౌరవపూర్వకంగా కలిసిన కమలాపురం టీడీపీ యువ నాయకుడు పుత్తా లక్ష్మారెడ్డి, రాయచోటిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా పుత్తా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం జగన్ రెడ్డి వలన ఏ ఒక్క అభివృద్ధి జరగకుండా అరాచక పాలన కొనసాగిందన్నారు, రాష్ట్ర ప్రజలంతా విసిగిపోయి, ప్రజల ప్రభుత్వం కావాలని టిడిపికి ఓటేసి ఎక్కువ సీట్లు గెలిపించడమే కాకుండా అత్యధిక మెజార్టీ వచ్చాయన్నారు, రాయచోటి లో రాంప్రసాద్ రెడ్డి గెలవడం అలాగే రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమన్నారు, ఆయనను గౌరవపూర్వకంగా కలిసి కమలాపురం నియోజకవర్గంలో కళాశాలలు పాఠశాలలో యువత క్రీడల అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు, క్రీడలకు సంబంధించిన మౌలిక వసతులైన ఆట స్థలాలు, క్రీడా సామాగ్రి తదితర సౌకర్యాలు కల్పించి యువతకు అండగా నిలవాలని క్రీడల్లో రాణించి వారిని ప్రోత్సహించాలని కోరారు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు..

## ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి సీనియర్ నాయకులు నాగినేని రమేష్ నాయుడు



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రామకుప్పముకి చేరుకున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును రైల్వే కోడూరు టిడిపి సీనియర్ నాయకులు రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రైల్వే కోడూరు అభివృద్ధి కార్యక్రమాలను గురించి నియోజకవర్గ రాజకీయ స్థితిగతులను గూర్చి చంద్రబాబు అడిగి తెలుసుకున్నట్లు రమేష్ నాయుడు తెలిపారు.

## ఎజి&పి ప్రథమ్ లోలెవల్-2 మాక్ డ్రిల్



కడప, మేజర్‌న్యూస్: ఎజి&పి సిటి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ లోలెవల్-2 మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు కడప అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి, రిమ్స్ ఎస్.ఐ. యోగయ్య తెలిపారు. శుక్రవారం వైఎస్ఆర్ కడపలోని ఐడిఎ పుట్లంపల్లి ఎల్‌సిఎన్‌జి ప్లాంట్‌లో సిఎన్‌జి ఫిల్లింగ్ పోస్ట్‌లో మంటలు వ్యాపించడంతో సైరన్ సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పివేసే సన్నివేశాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎజిఅండ్‌పి ప్రథమ్ బృందంతో పాటు ఎ.పి. ఫైర్ ఎమర్జెన్సీ సర్వీసెస్, హెచ్‌పిసిఎల్, ఐఓసిఎల్, రైల్వేస్, ఎ.పి. అగ్నిమాపక శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కనే యధేచ్ఛగా మద్యపానం



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండలంలో విచ్చలవిడిగా మద్యం దొరుకుతుంది ప్రభుత్వం గ్రామాల్లో ఊరు బయట మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నప్పటికీ మద్యం నియంత్రణ నివారణ ప్రయోజనాలు పెద్దగా కనిపించలేదు ప్రభుత్వం మద్యం దుకాణాల్లో ఉద్యోగుల నియమించి ఎక్సైజ్ శాఖ ద్వారా నిర్వహిస్తుంది అయినప్పటికీ ఎక్సైజ్ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా బహిరంగ ప్రదేశాల్లోని మద్యం తరచూ సేవిస్తున్నారు గతం కన్నా ఇప్పుడు విచ్చలవిడిగా పొలాల్లోని చెట్ల కింద కాలువ కట్టల పైన చెరువు కట్టల పైన రోడ్డు మలుపు ప్రాంతాల్లో బ్రిడ్జిలపైన మద్యం సేవిస్తున్నారు అనంతరం మద్యం సీసాలు తాగేసిన ప్లాస్టిక్ గ్లాసులు ఇతర వ్యర్థాలు అక్కడే పడేస్తున్నారు కొంతమంది సీసాలను పగలగొడుతున్నారు మద్యం సేవించిన అనంతరం వ్యర్థాలు ఎక్కడబడితే అక్కడ పడేస్తున్నారు పొలాలకు పోయే రైతులు మహిళలు పాదాచారులకు పగిలిన సీసా పెంకులు ప్రమాదకరంగా ఉన్నాయి భయంతో తిరగాల్సి వస్తుంది పొలం పనుల కోసం రోడ్లపై నడిచి వెళ్లే మహిళలకు మద్యం తాగే వారితో భయానక వాతావరణం నెలకొంది ఇక్కడ బహిరంగంగా తాగవద్దని చెప్పిన ఎదురు వాదనకు దిగి గొడవలు పెట్టుకొని సందర్భాలు ఉన్నాయి చేసేదేమీ లేక వారు చూస్తూ మిన్న ఉండిపోవాల్సి పరిస్థితి ఏర్పడింది దీనికి తోడు గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వహణ కూడా విచ్చలవిడిగానే కొనసాగుతుంది దీనికి తోడు పోలీస్ శాఖ గాని ఎక్సైజ్ శాఖ గాని పూర్తిగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా నివారించడానికి చేపట్టే చర్యలు అంతంత మాత్రమే ముఖ్యంగా స్థానిక తొండూరు సచివాలయం ఎదురుగా వైన్ షాప్ ఉన్నందువలన ఆ చుట్టుపక్కల ఆవరణలో మద్యం ప్రియులు నిత్యం మద్యం తాగుతున్నారు ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శిగా కల్లూరు నిరంజన్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శిగా శ్రీ కల్లూరు నిరంజన్ రెడ్డి గారిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కుటుంబ సభ్యులకు మరియు రెడ్లలో ఉండే పేద రెడ్లకు ఎటువంటి సమస్యలు వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని చెప్పడం జరిగింది నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు ఇచ్చిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కార్య వర్గానికి ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే పేదరెడ్లకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ఆర్‌సిడిఎస్ వారికి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర కార్యదర్శిగా కల్లూరు నిరంజన్ రెడ్డి తనకిచ్చిన బాధ్యతలను సొసైటీ నియమ నిబంధనలకు కట్టుబడి నిర్వహిస్తారు అని ఆశిస్తున్నాము. ఆర్ సి డిఎస్ కార్యదర్శిగా కల్లూరు నిరంజన్ రెడ్డిని నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి కాలవ, జాతీయ కన్వీనర్ వెంగల్ రెడ్డి , రాష్ట్ర కోశాధికారి శివ నాగిరెడ్డి, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు అరవింద్ నాథ్ రెడ్డి రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యత్వం కొరకు 9704093708 నెంబరును సంప్రదించగలరు.

## పల్లా శ్రీనివాసరావు ను కలిసిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు



కడప సిటి, మేజర్‌న్యూస్ : పల్లా శ్రీనివాసరావు టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కడపకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విఎస్ అమీర్ బాబు శుక్రవారం మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి బుకే అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ బలపడి అధికారంలోకి రావడం జరిగిందన్నారు పార్టీ గెలుపులో ప్రతి ఒక్కరూ కృషి ఉందని చెప్పారు ఉమ్మడి కడప జిల్లాలో తాము కూడా ఎంతో కష్టపడి అందరి గెలుపు కోసం కృషి చేశామని తెలిపారు. శ్రీనివాసరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## నాడు నేడు పనులు వేగవంతం



వీరబల్లి, మేజర్‌న్యూస్ : వీరబల్లి మండలం సానిపాయి హై స్కూల్ నందు నాడు నేడు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గుగ్గిళ్ళ వెంకటయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులకు మంచినీటి సౌకర్యం మధ్యాహ్నం భోజనం పథకం అన్ని సౌకర్యాలు సరైన సమయానికి విద్యార్థులకు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు 2023 2024 సంవత్సరం గాను నాడు నేడు పనులు దాదాపు 80 శాతం పూర్తి చేసామని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన విద్యార్థులకు పోటీలు ఏర్పాటు చేసి మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు పోటీలలో గెలుపొందని వారికి విద్యార్థులకు బహుమతులు ఇస్తున్నామని ఆయన అన్నారు ప్రతి ఏడాది ఎస్ ఎస్ సి లో పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం విద్యార్థుల ప్రతిభ సాధిస్తున్నారని ఆయన అన్నారు తల్లిదండ్రుల కృషి వల్ల ఉపాధ్యాయుల కృషి వల్ల కష్టపడి విద్యార్థులు చదువుకోవడం వల్ల మంచి మార్కులు సాధిస్తున్నారని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సానిపాయి హై స్కూల్ చైర్మన్ గుగ్గిళ్ళ వెంకటయ్య తెలియజేశారు.

## గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టండి

గంజాయి విక్రయదారుల పైన ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలి-సిపిఎం




బద్వేలు మేజర్ న్యూస్: శుక్రవారం బద్వేల్ స్థానిక సిఐటియు కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా బద్వేల్ సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు పి,చాంద్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి స్మగ్లర్లు విచ్చలవిడిగా గంజాయిని అమ్ముతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా విద్యార్థులు గంజాయి ,మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ భవిష్యత్తుని నాశనంచేసుకుంటున్నారు,కాలేజీ దగ్గర హాస్టల్లో మత్తు పదార్థాలు వాడుతున్నారని అనుకుంటున్నారు కనుక రాష్ట్రంలో ఉన్న ప్రతికాలేజీ, హాస్టల్స్‌ను నెలల్లో రెండు సార్లు తనిఖీలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని ఉన్నారు, మత్తు పదార్థాలు విద్యార్థులకు అలవాటు చేయడం కోసం కాలేజ్ బయటకూడా అమ్ముతున్నారని వినికిడి కాబట్టి కాలేజ్ బయటకుడా నిఘా పెడితే బాగుంటుందిచాలా కేసుల్లో గంజాయి ఎవరి దగ్గర దొరికితే వారిని అరెస్టు చేస్తున్నారు గంజాయి ఎక్కడ కొన్నావు అని అడిగితే గుర్తు తెలియని వ్యక్తి దగ్గర అని చెప్పడం ఆ కేసు అక్కడితో మరుగున అయిపోవటం జరుగుతుంది అలాకాకుండా అసలు గంజాయి ఎక్కడినుండి వస్తుంది ఎవరు అమ్ముతున్నారు ఎక్కడ పండిస్తున్నారు లోతైన విచారణ చేపట్టి దోషులను పట్టుకొని ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి గంజాయి లేని ఆంధ్రప్రదేశ్ గా చేయాలన్నారు.ఈ సమావేశంలో సిపిఎం నాయకులు ఈ.రమణయ్య పాల్గొన్నారు.

సూర్య కథనానికి స్పందన..

## అడ్డొస్తే ట్రాక్టర్లతో తొక్కిస్తాం



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో సీఐ రామ్మోహన్ శుక్రవారం తమ సిబ్బందితో తంబళ్లపల్లి, పెద్దమండ్యం మండలాల్లో ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి వంకలు వాగులు, కుశావతి నది పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈబి సీఐ రామ్మోహన్ విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుక సరఫరా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా పై తమకు ఈ నెంబర్ కు 9440902534 కు సమాచారం అందించాలని తెలిపారు.

## నా ఇల్లు నాకు ఇప్పించండి

జాయింట్ కలెక్టర్‌కు వినతి



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం లో ఉండే షాహిదా అనే వికలాంగురాలైన మహిళ ఇంటిని ఓ దుర్మార్గుడు అద్దెకి తీసుకొని రిజిస్టర్ చేయించుకున్నాడని షాహిదా అనే మహిళ శుక్రవారం నాడు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. తన ఇంట్లో అద్దెకు ఉంటున్న హబీబ్ అనే వ్యాపారస్తుడు ఇంటిని రిజిస్టర్ చేయించుకుని ఆమెను బయటకు గెన్టేసారని శుక్రవారం నాడు మీడియా ముందు ఆమె వాపోయారు. విషయంపై చాలా రోజుల నుంచి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఉపయోగం లేకపోవడంతో కలెక్టర్ కి మొరపెట్టుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడికి రావడం జరిగిందని షాహిదా తెలిపింది. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ ఫర్ మాన్ అహ్మద్ స్పందిస్తూ పూర్తిస్థాయిలో విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమెకు హామీ ఇచ్చారని తెలిపింది.

## తిరుమలకు కాలినడక వల్లూరు మండల టిడిపి నాయకులు..



వల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రజా ఆధార అభిమానాలు కలిగిన గొప్ప నాయకుడు కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అని వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి అన్నారు, ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలిస్తే తిరుమలకు కాలినడకన వస్తామని ముక్కు బడి పెట్టుకున్న వల్లూరు మండలం దిగువపల్లి టిడిపి నాయకులు సుధా మదన్మోహన్ రెడ్డి, సుధా రమణారెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, వై శివారెడ్డి, కె శివారెడ్డి, ఓబుల్ రెడ్డి, కే వెంకటరమణ లు, ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలిచినందుకు బుధవారం ఉదయం దిగువపల్లి నుంచి తిరుమలకు కాలినడక వెళ్లిన టిడిపి నాయకులను శుక్రవారం పుల్లంపేట మండలం అనంతవారిపల్లి రోడ్డు సమీపాన కలిసి సంఘీభావం తెలిపిన వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి, చెన్నారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఆనంద్ రెడ్డిలు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపురంలో అభివృద్ధి కోసమే ప్రజలంతా పుత్తా ఫ్యామిలీకి అండగా నిలబడి అత్యధిక భారీ మెజార్టీతో పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని గెలిపించినందుకు తిరుమల వెంకన్న స్వామిని దర్శించుకుని మొక్కుబడి చెల్లించుకొనేందుకు కాలినడకన తిరుమలకు వెళ్తున్నారని తెలిపారు, వారికి సంఘీభావం తెలిపామన్నారు.

## ఉపాధి కూలి జీవితాలు చిద్రమవుతున్న పట్టించుకోని ఉపాధి అధికారులు



జమ్మలమడుగు, మేజర్ న్యూస్ రూరల్ : జమ్మలమడుగు సిపిఎం పార్టీ కార్యదర్శి జి ఏసుదాసు సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు దాసరి విజయ్‌లు ఎన్జీవోముల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా కాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వమైన ఉపాధి కూలీల పైన నిజమైన విశ్వాసం చూపాలని వారు అన్నారు.నాలుగు నెలలు (120)రోజులు కాలపరిమితి ఉన్నప్పటికీ రెండు నెలలు మాత్రమే ఉపాధి పని చేపించి మిగతా పని దినాలను మూట కట్టి అట్టకెక్కించాలని చూస్తున్న ఉపాధికూలి అధికారులు వెంటనే 120 రోజులు పని దినాలు కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. అలాగే వర్షాలు చాలా తక్కువ పడడంతో రైతు కూలీలు కూడా కరువు పని మీదనే ఆధారపడడం జరుగుతుంది. మరో 60 రోజులు అదనంగా కరువు పని కూలీలకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు అలాగే పని ప్రాంతాలలో ఉపాధి కూలీలకు పని భద్రత కల్పించాలన్నారు. గ్రామీణ ఉపాధి చట్టంలో పనికి ఉపయోగించే పరికరాలు ప్రభుత్వమే ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమన్నారు ఈ ప్రభుత్వంలోనైనా కరువు పని అవసరాలకు ఉపయోగపడే పరికరాలు ఇవ్వాలని వారు అన్నారు. జమ్మలమడుగు చుట్టుపక్కల మండలాలలో ఇప్పటివరకు ఆరు ఏడు వారాలవుతున్న ఉపాధి కూలీలకు వారి కూలి డబ్బులు చెల్లించకపోవడం చాలా దారుణమన్నారు గ్రామీణ ఉపాధి ఫీల్డ్ ఆఫీసర్లు ఎవరికి తోచిన చేతివాటం వారు చూపిస్తున్నారని మండిపడ్డారు ఈ విషయాల పైన ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఏది ఏమైనా చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బస్సు యాత్ర సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రభుత్వం వస్తే ఉపాధి కూలీ 400 చేస్తామని పని భద్రత కల్పిస్తామని ఉపాధి పరికరాలు మా ప్రభుత్వమే ఇస్తుందని బస్సు యాత్రలో చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు సిపిఎం పార్టీ నాయకులు గుర్తు చేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు అన్నారు లేనిపక్షంలో ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదాము, దివాకర్, కమల్ భాష బాబు, టీ. ప్రభాకర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలా పార్కింగ్ ప్రదేశమా

## చర్యలు తీసుకోవడంలో వైద్య సిబ్బంది పూర్తిగా విఫలం

## 108 వాహనం రాకపోకలకు తప్పని తిప్పలు

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని ప్రభుత్వ వైద్యశాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది రూటే సపరేటుగా తాము పట్టుకున్న కుందేలుకు మూడే కాళ్లు అన్న చందాన వ్యవహార శైలి నడుస్తోందని వైద్యశాలకు వస్తున్న రోగులు, స్థానికులు అంటున్నారు. ప్రధాన విషయానికొస్తే ప్రభుత్వ వైద్యశాల ఒంటిమిట్ట ప్రధాన కేంద్రంలో ఉండడంతో మండల గ్రామాలకు చెందిన ప్రజలు తమ అవసర నిమిత్తమై ఒంటిమిట్టకు వచ్చి తమ స్కూటర్లను గంటల ప్రకారం వైద్యశాలలో పెట్టి కాలక్షేపంగా పనులు నిర్వర్తించుకోవడం అనుదినము పరిపాటిగా సాగుతుందని ఈ సన్నివేశంతో వైద్యశాలకు వస్తున్న రోగులకు ముఖ్యంగా 108 వాహనం వైద్యశాలలోకి రాకపోకలకు నిలుపుదల చేసిన ద్విచక్ర వాహనాలు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని రోగులు అంటున్నారు. ఇటువంటి సన్నివేశాలన్నీ వైద్య సిబ్బందికి తెలిసి కూడా ప్రత్యక్షంగా చూస్తూ ఉండి చర్యలు తీసుకోవడంలో తీవ్రంగా విఫలమవుతున్నారని ఎందుకు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ పలువురు అంటున్నారు. అలాగే వైద్యశాలలో ప్రైవేట్ వ్యక్తులు ద్విచక్ర వాహనాలు నిలుపుదల చేసినందు వల్ల ఆపత్కాలంలో సరైన సమయంలో రోగులను మెరుగైన చికిత్సకు జిల్లా కేంద్రంలో ఉన్న వైద్యశాలలకు తీసుకు వెళ్లలేని పరిస్థితులు కలిగి ఉంటున్నాయని 108 వాహన సిబ్బంది సైతం వైద్యశాల సిబ్బందిపై ఆరోపణలు చేస్తున్నారు. వైద్య సిబ్బంది నెలకు వేలకు, లక్షకు పైగా జీతాలు తీసుకుంటూ రోగుల అవసరాలు పట్టించుకోకుండా వైద్యశాలలో జరిగే పరిస్థితులను అడ్డుకోకుండా నిర్లక్ష్య ధోరణితో బాధ్యతలు నిర్వర్తించడం ద్విచక్ర వాహనాలు నిలుపుదల చేస్తున్న వ్యక్తులను మందలించకుండా ఉండడంపై ఎంతటి విషమ పరిస్థితులకు దారితీస్తుందో అర్థం కావడం లేదా?



అంటూ పలువురు అంటున్నారు. ఇకనైనా బాధ్యతాయుతంగా ఉన్న వైద్య సిబ్బంది నిద్రమత్తులోంచి లేచి వైద్యశాలలో జరుగుతున్న పరిస్థితులను గమనించి ద్విచక్ర వాహనదారులను మందలించి రోగుల అవసరాలకు అనుగుణంగా నడుచుకొని వైద్యశాలలో వాహనాలను నిలుపుదల చేయకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని తెలియజేస్తూ మండల ప్రజల ప్రశంసలు పొందుతూ వైద్యానికి వచ్చిన రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీ వీరభద్ర స్వామి ఆస్తులపై నిజాలు తెలుసుకొని మాట్లాడాలి

**సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై స్పందించిన ఈవో**

**దేవస్థాన డిపాజిట్లు 10 కోట్లకు పెంచిన ఈవో**

**భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా దేవుళ్ళపై పోస్టింగులు పెట్టరాదు**

**విశ్వహిందూ పరిషత్ ముసుగులో దేవస్థాన ఆస్తులపై అసత్య ప్రచారాలు**

**శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ఈవో డివి రమణారెడ్డి**

రాయచోటి, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం ఆస్తుల పై నిజా నిజాలు తెలుసుకుని మాట్లాడాలని ఆలయ ఈవో డివి రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ సభ్యులు సుజన్ కుమార్ దేవస్థానంలో రెండు కోట్ల 70 లక్షలు అవినీతి జరిగిందని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. నిజా నిజాలు తెలుసుకొని సోషల్ మీడియాలో మాట్లాడలే తప్ప అసత్యపు ఆరోపణలు చేస్తే ఆ వీరభద్ర స్వామి కూడా క్షమించరని ఆయన పేర్కొన్నారు. సర్వే నెంబర్ 679/2 లో చక్రధర్ అనే వ్యక్తి 0.15 సెంట్ల భూమి తనదేనని తప్పుడు రికార్డులు సృష్టించుకుని కోర్టు నుంచి స్టే తీసుకొని రావడం జరిగిందన్నారు. అప్పుడు కలెక్టర్ గిరీష పిఎస్, ఆర్డీఓ, తాసిల్దార్లు విచారించి ఆ భూమి గ్రామ కంఠం అని తేల్చి శ్రీ వీరభద్ర స్వామి ఆలయానికి అప్పగించారని తెలిపారు. ఆ స్థలంలో 92 రూములు నిర్మించేందుకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 9 కోట్ల 45 లక్షలకు ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు. ఈ 92 రూములను దాతలు ఇచ్చే విరాళంతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. దాతలు అప్పటి చైర్మన్ విజయమ్మ అకౌంట్లో ఒక కోటి 54 లక్షలు, కాంట్రాక్టర్ గిరిధర్ రెడ్డి అకౌంట్ లో 91 లక్షలు విరాళాలు జమ చేయడం జరిగింది న్నారు. మొత్తం నాలుగు అంతస్తుల లో రెండు కోట్ల 52 లక్షల ఖర్చు చేసి స్లాబు వేయడం జరిగిందన్నారు. ఈ విధంగా దాతల నుంచి వచ్చిన మొత్తం విరాళాలను ఖర్చు చేసి వీరభద్ర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల కోసం విశ్రాంతి భవనం నిర్మిస్తుంటే విశ్వహిందూ పరిషత్ సభ్యులు రెండు కోట్ల 70 లక్షలు అవినీతి జరిగిందని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ఆస్తులపై అసత్యపు ఆరోపణలు చేసిన విశ్వహిందూ పరిషత్ సభ్యులపై పరువు నష్ట ధావ కేసు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**దేవస్థాన డిపాజిట్లు 10 కోట్లకు పెంచిన ఈవో:**

శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ఈవో గా డివి రమణారెడ్డి బాధ్యతలు తీసుకున్నప్పుడు ఆలయ డిపాజిట్లు 6 కోట్లు ఉండేవని ప్రస్తుతం ఆ డిపాజిట్లను 10 కోట్లకు పెంచడం జరిగిందని ఆలయ ఈవో తెలిపారు. అదేవిధంగా ఆలయంలో భక్తుల నుంచి వచ్చే ఆదాయం ఆలయ ఖర్చులు తెలిపే బోర్డులు



కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా 38 లక్షల మున్సిపల్ నిధులు నుంచి మాడవీధులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా 19 లక్షలతో భక్తుల సౌకర్యార్థం 18 మరుగుదొడ్లను నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా సిజిఎఫ్ గ్రాంట్ నుంచి కోటి 20 లక్షలతో పడమట రాజగోపురం నిర్మించడం జరిగిందన్నారు. ఈ విధంగా ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఉంటే విశ్వహిందు పరిషత్ సభ్యులు లేనిపోని అసత్యపు ఆరోపణలు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టింగులు పెడుతున్నారని ఆయన తెలిపారు. అవినీతి జరిగినట్టు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని ఆయన సూచించారు. శ్రీ వీరభద్ర స్వామి భక్తులకు తెలియజేయడం ఏమనగా ఆలయ చైర్మన్ విజయమ్మ తన పదవికి రాజీనామా చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి భక్తులు ఆలయానికి ఇచ్చే విరాళాలు చైర్మన్ అకౌంట్లో వేయరాదని ఆయన సూచించారు.

**శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు:**

శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం నాడు నిర్వహించినట్టు ఆలయ ఈవో డివి రమణారెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, రాయచోటి దేవదాయ శాఖ తనిఖీ అధికారి జనార్దన్ మరియు దేవస్థాన అర్చకులు సిబ్బంది,పోలీస్ సిబ్బంది, రాయచోటి స్టేట్ బ్యాంక్ అధికారులు, సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. వీరభద్ర స్వామి అమ్మవారి గుడి పరివార దేవుళ్ళ హుండీలు కలిపి 90 రోజులకు మొత్తం. 21,32,855.00 లక్షలు,35 గ్రాముల 600 మిల్లి గ్రాముల బంగారం , 1కేజీ 857 గ్రాముల వెండి, అన్నదాన హుండీ లెక్కింపు ద్వారా 1,04,290 రూపాయలను రాయచోటి స్టేట్ బ్యాంక్ కు జమ చేయడం జరిగిందని ఆలయ ఈవో తెలిపారు.

# తనయుడి విజయంతో బాబాకు అభిషేకం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన సరళమ్మ



కమలాపురం మేజర్‌న్యూస్: కమలాపురం శాసనసభ్యుడుగా పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఘన విజయం సాధించడంతో ఎమ్మెల్యే చైతన్య రెడ్డి తల్లి సరళమ్మ మొక్కులు తీర్చుకుంటున్నారు, మండల పరిధిలోని కుప్పూరివారిపల్లి సాయిబాబా ఆలయంలో బాబాకు అభిషేకం నిర్వహించారు, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు, తన కుమారుడు ఎమ్మెల్యేగా గెలుపొందితే బాబా ఆలయంలో అభిషేకాలు చేస్తానని ఎన్నికల ప్రచార సమయంలో ముక్కుకున్నట్లు తెలిపారు, కమలాపురం నియోజకవర్గంలో ప్రజలు బాబా దీవెనలతో పుత్ర చైతన్య రెడ్డి అఖండ మెజార్టీతో గెలిపిచ్చారన్నారు, బాబాకు ముక్కుకున్న విధంగా అభిషేకాలు పూజలు చేశారు..

# దేవస్థానం భూముల్లో ప్రవేశించరాదు

రాజుపాళెం, మేజర్‌న్యూస్: పగిడాల గ్రామంలో వెలిసి ఉన్న పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి, దేవస్థానం భూముల్లో ఎవరు ప్రవేశించకూడదని ప్రొద్దుటూరు గ్రూప్ దేవస్థానముల-1 కార్య నిర్వహణ అధికారికె. రామచంద్రాచార్యులు నోటీసులు జారీ చేశారు. ఈ దేవస్థానానికి సంబంధించిన భూముల్లో సర్వే నెంబర్లు178-బి,178-ఎ,193,190211 విస్తీర్ణం26.75 ఎకరాల్లో అనుమతి లేకుండా ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు శ్రీ చెన్నకేశవ స్వామి,శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలకు దేవాదాయ శాఖకు చెందిన అర్చకులు ఎవరిని నియమించ లేదన్నారు. కొంత మందితామే కొన్ని ఏళ్లుగా ఈ ఆలయాల్లో అర్చకత్వం చేస్తున్నామని చెప్పుకుంటూ సదరు భూములు తమ స్వాధీనంలో ఉన్నాయని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు.అయితే వీరు దేవాదాయ శాఖ అర్చకులు కాదని వీరికి ఎలాంటి నియామక ఉత్తర్వులు లేవన్నారు..ఈ భూములు దేవాదాయ శాఖకు చెందుతాయని అర్చకులుగా చెప్పుకుంటున్నా వీరికి ఈ భూముల పై ఎలాంటి సంబంధం లేదని నోటీసులు జారీ చేశారు

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా ఇరువురి నాయకుల మధ్య తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు అయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలో పండ్ల తోటల సాగుకు ఆసక్తి చూపే చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి, జామ, చీని, సపోటా, సీతాఫలం ఉసిరి, దానిమ్మ, సన్న నిమ్మ వంటి పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్లాంటేషన్ సూపర్వైజర్ మల్లేశ్వర్ రెడ్డి మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. రైతులు కుటుంబానికి 5 ఎకరాలు లోపు భూమి కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల రైతులు తమ భూమికి సంబంధించి 1బి ,అడంగల్ , పట్టాదారు భూమి పాస్ బుక్, జిరాక్స్ కాపీలను తీసుకుని మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓను, కాని ప్లాంటేషన్ సూపర్వైజర్‌ను కాని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## వరల్డ్ టెలివిజన్ షో ఊరు పేరు భైరవకోన

కడప సిటి మేజర్ న్యూస్: సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్ తో మీ ముందుకు జీ తెలుగులో ఆదివారం రాబోతోందని మూవీ నిర్వాహకులు తెలిపారు ఇందులో ఆసక్తిక రమైన కథాంశంతోమిస్ట రీ,అడ్వెంచ రస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన జూన్ 30,ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రదర్శన కానుందని చెప్పారు. ఈ సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుందని బసవ (సందీప్ కిషన్) తన స్నేహితుడు జాన్ (వైవా హ)తో కలిసి ఓ దొంగతనంచేస్తాడని ఈక్రమం లోపోలీసుల నుంచి తప్పించు కుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారని అన్నారు అయితే, ఈ ఇద్దరితో పాటు గీత (కావ్య థాపర్) కూడా ఆ ఊళ్ళోకి వస్తుందని పేర్కొన్నారు.ఇంతకీ ఆ భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటి ?, అక్కడ కనిపించే మనుషులు ఎవరు? గరుడ పురాణంలో కనపడకుండా పోయిన నాలుగు పేజీలకి భైరవకోనకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందేనని నిర్వాహకులు తెలిపారు.

## పల్లా శ్రీనివాస్‌కి శుభాకాంక్షలు తెలిపిన పంతగాని



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా నూతన బాధ్యతలు చేపట్టిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కి టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నందు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో పల్లా ఆధ్వర్యంలో టిడిపి మరింత ముందుకు దేశంలోనే బలమైన శక్తిగా ముందుకు సాగాలని పంతగాని ఆకాంక్షించారు. ఎంతో చరిత్ర గల టిడిపి పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం గొప్ప వరమని, అలాంటి వరం పల్లా శ్రీనివాస్ కి దక్కడం చాలా అదృష్టమని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పళ్ళ శ్రీనివాస్ లాంటి మంచి నేతను నూతన అధ్యక్షుడిగా ఎన్నుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో ఆయన ఆధ్వర్యంలో మరింత బలంగా పనిచేసే దేశంలోని టిడిపి పార్టీని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పంతగాని తెలియజేశారు.

## ఆదివారం రోటరీ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్, రోటరీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ ఆదివారం రోటరీ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్ గా తాను, రోటరీ పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరగనుందని టరీ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్ గా 2024ు25 సంవత్సరానికి ఎన్నికైన సాధు గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన స్థానిక రెడ్ల కళ్యాణమండపంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో గుంటూరు కు చెందిన మాజీ వరల్డ్ రోటరాక్ట్ చైర్ రవి వడ్లమాని, జోనల్ అధికారులు విచ్చేయనున్నారని వివరించారు. తనతో పాటు అసిస్టెంట్ గవర్నర్ గా మల్లికార్జున, జిల్లా ఛీఫ్ సెక్రటరీగా జాకీర్ అహ్మద్, రోటరీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాల సూర్యారావు, శ్రీధర శర్మ నియమితులవుతున్నారని తెలిపారు. కావున ప్రజలు, రొటేరియన్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ముక్కా రూపానంద రెడ్డి



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలంలోని కొత్తపేట గ్రామం లో ఆగి ఉన్న వాటర్ ప్లాంట్ ను టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి శుక్రవారం పునః ప్రారంభించారు. కొత్తపేట లోని ఎన్టీఆర్ సుజల సురక్షిత త్రాగు నీటి కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి పునః ప్రారంభించి, గ్రామస్తులకు స్వచ్ఛమైన నీటిని స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛమైన నీరు, మంచి రోడ్లు ఏర్పాటు చేస్తామని, రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1న ఇంటివద్దే పెన్షన్లు పంపిణీ చేయాలి



చెన్నూరు మేజర్‌న్యూస్: ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ లో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా అందరికీ అందించాలని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రకాష్ బాబు తో కలిసి పెన్షన్ల పంపిణీ పై అన్ని పంచాయతీల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సామాజిక పింఛన్లు పంపిణీలో భాగంగా పింఛనుదారులకు ఒకటోతేదీనే పెన్షన్ ఇవ్వాలని తెలిపారు.ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు ఇచ్చిన హామీ అమలులో భాగంగా జులై నెల నాలుగువేల తోపాటు మూడు నెలల ఏరియర్స్ మూడువేలు కలిపి మొత్తం 7000 రూపాయలు పంపిణీ చేయాలనీ ఆదేశించారు.9 సచివాలయాల పరిధిలో 5416 మంది పెన్షన్ దారులు ఉండగా వారి కోసం సచివాలయ ఉద్యోగులతోపాటు ఇతర శాఖల ఉద్యోగులనూ పంపిణీకి 77 మందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒకటోతేదీ ఉదయం నుండి పింఛన్లు పంపిణీ ప్రారంభం కావాలని సూచించారు.ఈ సమావేశంలో సచివాలయ సిబ్బందితో పాటు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ హక్కులనేత కరుణాకర్ యాదవ్ పై దాడి : కేసు నమోదు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: మానవ హక్కుల నేత, సామాజిక కార్యకర్త అయినటువంటి కరుణాకర యాదవ్ మీద హత్యాయత్నం చేసి, కత్తులతో ఇంటి దగ్గర వచ్చి బెదిరింపు జరిగి 24 గంటలు కావస్తున్నా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడమే కాక పోలీసులు సంఘటన జరిగినటువంటి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి సీసీ కెమెరాలను పరిశీలించడం గాని చుట్టుపక్కల విచారించడం కానీ చేయలేదని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కరుణాకర్ యాదవ్ తెలిపారు. చట్టం కేవలం రాజకీయ నాయకులకు మాత్రమే చుట్టం అన్నట్టు గా ప్రొద్దుటూరు 3వ పట్టణ పోలీసుల తీరు ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చట్టం వర్తించదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ జరగరానిదేమైనా జరిగితే 3వ పట్టణ పోలీసుల వారిదే పూర్తి బాధ్యత అని తెలిపారు. గౌరవ రాష్ట్ర న్యాయస్థానం నందు రిట్ పిటిషన్ దాఖలు చేయబోతున్నట్లు ఆయన అన్నారు.

## అధిష్టానం గుర్తించి సమర్థవంతమైన నాయకునికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించాలి

### రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాజంపేట నియోజకవర్గంలో సమర్థవంతమైన నాయకుడిని గుర్తించి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించాలని మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని ఏపీ టూరిజం హరిత హోటల్లో మండల టిడిపి నాయకులు శుక్రవారం ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. ముందుగా ఆయనకు మండల స్థాయి నాయకులు ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మండల టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాజంపేట నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి బాధ్యతలు స్థానికేతర్లకు ఇవ్వడం జరిగిందని ఆ విధానం పూర్తిగా బెడిసి కొట్టి విఫలమైందన్నాడు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన మేడా మల్లికార్జునరెడ్డికి రాజంపేట నియోజకవర్గం నుంచి టిడిపి శాసనసభ అభ్యర్థిగా 2014వ సంవత్సరంలో టికెట్ ఇచ్చిన నేపథ్యంలో నిర్వీర్యం చేశాడని తర్వాత 2019 వ సంవత్సరంలో రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి వచ్చిన బత్యాల. చెంగల్ రాయుడుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇవ్వడంతో 38 వేల ఓట్లతో ఓడిపోవడం జరిగిందని ప్రస్తుతం రాయచోటి నియోజకవర్గం నుంచి వచ్చిన సుగవాసి. బాలసుబ్రమణ్యానికి రాజంపేట నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో ఆయన సమర్థవంతంగా ఎదుర్కోవడంలో తీవ్రంగా విఫలమయ్యాడని ఈ రెండు ఉదాహరణలు బట్టి చూస్తే నియోజక వర్గానికి ఇన్చార్జి పదవులు స్థానికేతరులకు కట్టబెడితే అధిష్టానం చేసే ప్రయత్నం ఫలించదన్నాడు. కావున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు పూర్వా ఫలాలు పరిశీలించి ఎవరైతే రాజంపేట నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తాడో ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతాడు అన్న అంశం పైన గుర్తించి సర్వే చేయించి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రకటించాలని సమావేశంలో అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యక్రమాలను పేద బడుగు బలహీన వర్గాల ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా కృషిచేసే సమర్థవంతుడైన నాయకునికి ఇంచార్జ్ బాధ్యతలను పార్టీ అధిష్టానం అప్పగించాలని స్థానిక నాయకునికి ప్రత్యేక స్థానం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొమర. వెంకట నరసయ్య, మోదుగుల నరసింహులు, అడ్వకేట్ రామదాసు, దత్తాత్రేయులు, దున్నోతల రఘురాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఆటోలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆకేపాటి



కడప సిటి మేజర్ న్యూస్ : నగరంలోని వినాయక నగర్ లోని హరూన్ ఆటో మోటివ్ షోరూం నందు ఎలక్ట్రానిక్ ఆటో వాహనా లను శుక్రవారం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ రేట్లు అధికంగా ఉన్నందున ఎక్కువమంది వాహ నదారులు ఎలక్ట్రానిక్ వాహనాలపై మొగ్గు చూపుతున్నారని అన్నారు వినియో గదారులకు అనుగుణంగా బజాజ్ కంపెనీ అందరికీ అందుబా టులో ఉండే విధంగా వాహనాలు తయారు చేసి ప్యాసింజర్ , కార్గో, రెండు వాహనాలను మార్కెట్లోకి విడుదల చేసిందని మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.బి అహ్మద్ బాషా అన్నారు.ఈ కార్యక్రమంలో బాజాజ్ కంపెనీ కార్తికేయన్, చంద్ర శేఖర్, ఆషిఫ్ బాషా, హరూణ్ బాబు,జమా ల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమణలకు గురైన ప్రభుత్వ ఇంటి స్థలాలను గుర్తించండి

## అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం బికేపల్లి కాలనీ నందు భూకబ్జాలు జరిగిన ప్రదేశాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా క్షేత్రస్థాయిలో పర్యటించి శుక్రవారం పరిశీలించారు.ఆక్రమణలకు గురైన స్థలాలలో ప్రభుత్వ భూములు ఎంత మేరకు ఉన్నాయో ఆరా తీయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.బికేపల్లి కాలనీలోని లేఔట్లను సందర్శించి కబ్జాకి గురైన వాటిని వెంటనే గుర్తించి అర్హులైన పేదలకు వాటిని అందించే విధంగా ప్రతి పాదనలు తయారు చేయాలని తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు.గత ప్రభుత్వంలో వైఎస్ఆర్సీపీ నాయకులు విలువైన ఇళ్ల స్థలాలును కబ్జా చేశారని ఆరోపించారు. ఇకపై భూకబ్జాలకు అవకాశం లేకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా రెవిన్యూ హౌసింగ్ అధికారులతో వెళ్లి బీకేపల్లి కాలనీ నందు తాగునీటి సమస్య,మురుగునీటి కాలువలు ఏర్పాటు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు హామీఇచ్చారు. అదే క్రమంలో ఇండస్ట్రీయల్ ఎస్టేట్ చెందిన మహిళలు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే నివాసం దగ్గర వారి దృష్టికి తీసుకొనివచ్చారు.వెంటనే స్పందిస్తూ అధికారులతో కలసి స్థానిక ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకొన్నారు. ముఖ్యంగా వీధి దీపాలు, త్రాగునీరు, మురుగు నీటి కాలువలు,సరైన రోడ్లు గురించి ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పందిస్తూ సమస్యలపై వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో మునిసిపల్, రెవిన్యూ, హౌసింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నెల రోజుల్లోగా ఇళ్లను నిర్మించుకోవాలి

## లేదంటే పట్టాలను రద్దు పరుస్తాం

## తహశీల్దార్ రమాదేవి స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : బికేపల్లి కాలనీలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలంలో లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోవాలని తహశీల్దార్ రమాదేవి స్పష్టం చేశారు.లేని పక్షంలో ఆ ఇంటి పట్టాలను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ మేరకు శుక్రవారం సాయంత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ 2006లో అప్పటి ప్రభుత్వం బికేపల్లి కాలనీలో పేదలకు 4,842 ఇళ్ల పట్టాలను మంజూరు చేసిందన్నారు.అయితే చాలా మంది ఇంటి స్థలాల్లో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉన్నారని,సుమారు 800 మంది ఇళ్లు నిర్మించుకోలేదన్నారు.దీనివల్ల కబ్జాలు,ఆక్రమణలు పెరిగిపోయాయని తెలిపారు.ఇప్పటికీ లబ్ధిదారులకు మరో అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హులైన నిజమైన పేదలు ఉంటే ఒక నెల రోజులలోపు వారికి కేటాయించిన ఇంటి స్థలంలో గృహాన్ని ఏర్పాటు చేసుకోవాల న్నారు.అలా చేయని పక్షంలో వారికి ఇంటి స్థలం అవసరం లేదని భావించి ఇచ్చిన పట్టాలను రద్దు పరచడం జరుగుతుందని పేర్కొన్నారు.కొంతమంది ఖాళీ స్థలం కనబడితే ఫోర్జరీ పత్రాలు సృష్టించి,అసలైన లబ్దిదారులను భయపెట్టి కబ్జా చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరుపేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను ఎవరైనా ఆక్రమించినా,వారిని భయభ్రాంతులకు గురిచేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.రెండు,మూడు రోజుల్లో ఓ కమిటీ ద్వారా బికేపల్లిలో పర్యటించి ఇంటి స్థలాలను సర్వే చేసి,ఆక్రమణలు ఉంటే తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఇ దీనదయాల్ పాల్గొన్నారు.

# 15వ అయ్యప్ప స్వామి వార్షికోత్సవం



కలసపాడు. మేజర్‌న్యూస్. మండల కేంద్రమైన కలసపాడులో శుక్రవారం అయ్యప్ప స్వామి 15వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా అయ్యప్ప స్వామికి హోమం అభిషేకం. బడిపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు తర్వాత వచ్చినటువంటి భక్తాదులు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కలసపాడు పురవీధుల గుండా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవం వెంబడి భజనలు కోలాటం చుట్టుపక్కల వచ్చినటువంటి ప్రజలను బాలయ్యపల్లి గ్రామానికి చెందిన రవికుమార భజన బృందం అందరినీ ఆకట్టుకుంది. ఆలయ ధర్మకర్త పప్పిరెడ్డి సీతారామరెడ్డి ఆధ్వర్యంలో ఈ వర్షకోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప గురు స్వాములు బి ఈశ్వర్ రెడ్డి. రాజా. మౌలాలి. గురు తదితరులు. అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని ఎంత వైభవంగా నిర్వహించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ చెట్ల దినోత్సవం




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ చెట్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లి రూరల్ మండలం పెంచుపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు,జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో కలసి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణ కోసం సీడ్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు.శుక్రవారం పెంచుపాడు అటవీ ప్రాంతంలో మొత్తం 10 వేల సీడ్ బాల్స్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ బావితరాల భవిష్యత్తు కోసం పచ్చదనం పెంపొందించే మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పెంచుపాడు లో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాలుష్య రహిత వాతావరణం,పర్యావరణ పరిరక్షణ,సకాలంలో వర్షాలతో పాటు అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు సమర్ధవంతంగా ఎదుర్కొనడానికి పచ్చదనంతోనే సాధ్యమనే విషయాన్ని అందరూ గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్,పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి,హెడ్ మాస్టర్ లయన్ వాసుదేవ్ ప్రసాద్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీపై సచివాలయ సిబ్బందికి అవగాహన

కలికిరి, మేజర్‌న్యూస్: ఇంటి వద్దకే వృద్ధాప్య పెన్షన్ పంపిణీ పై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించినట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. శుక్రవారం కలికిరి మండల అభివృద్ధి కార్యాలయం నందు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సచివాలయాల అధికారులకు జూలై మాసానికి ఒకటో తేదీ పంపిణీ చేయనున్న వృద్ధాప్య పెన్షన్ పంపిణీ పై ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ కార్యక్రమంలో ఎటువంటి జాప్యం జరగరాదని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. మండలంలో ఎక్కువగా పెన్షన్ ఉన్నటువంటి గ్రామాలలో అదనంగా అధికారులను నియమిస్తామని ఒక్కొక్క సచివాలయ సిబ్బందికి 50 నుంచి 70, 80 కి మించ కుండా అధికారులు పెన్షన్ పంపిణీ చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఒకటో తేదీ పింఛన్ పంపిణీ కార్యక్రమం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ముందుగా గ్రామస్థాయిలో రెండు రోజులు ముందే గ్రామాలలో దండోరా వేయించాలని పింఛన్ దారులు ఎటువంటి పరిస్థితుల్లో కూడా కార్యాలయం చుట్టూ తిరగరాదని మీ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేస్తూ దండోరా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల కోరికలు తీర్చే స్వామిగా కోగటం దర్గా

## నేటి నుంచి కోగటం ఉరుసు



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం మండల పరిధిలోని కోగటం గ్రామంలో వెలసిన హజరత్ సయ్యద్ షా ఆలంపీర్ ఖుద్దిససిర్రహు వారి ఉరుసు కార్యక్రమాలు శనివారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం గంధం, ఆదివారం ఉరుసు మహొత్సవాలను కోవటం గ్రామ ప్రజల నాయకుల సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు ఈ ఉరుసు మహొత్సవం ప్రతి సంవత్సరం కీ.శే. గండ్లూరు పెద్ద వీరారెడ్డి కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉరుసు మహొత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి లక్ష్మయ్య శెట్టి వారి ఇంటి నుంచి గంధోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. పకీర్ల మేళతాళాలతో, బాణా సంచా కాల్చుతూ, డప్పు వాయిద్యాల నడుమ పూల చాందిని అలంకరణలో గంధోత్సవాన్ని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి అనంతరం దర్గాలోని స్వామి మజార్పై ఎక్కిస్తామన్నారు. భక్తులు విరివిగా పాల్గొని గంధోత్సవాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

### 30న ఉరుసు:

ఈనెల 30వ తేదీన సయ్యద్ షా ఆలంపీర్ ఉరుసు మహొత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాత్రి 9గంటలకు మోపూరి ఎల్లారెడ్డి ఇంటి నుంచి జెండా ఊరేగింపు నిర్వహిస్తామని వారు తెలిపారు. అనంతరం ఫ్రెండ్స్ ఆర్కెస్ట్రా కడప వారిచే పాటకచేరి నిర్వహించనున్నారు, అనంరతం మొహసిన్ చిష్టి ఖవ్వాల్ల మధ్య ఖవ్వాలీ పోటీ నిర్వహించనున్నారు. అలాగే దర్గా పీఠాధిపతి సయ్యద్ షా తాహీర్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు..

# ఘనంగా కొడవలి కరుణ శేఖర్ జన్మదిన వేడుకలు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలో ప్రసిద్ధిగాంచిన ధనలక్ష్మి షాపింగ్ మాల్ యాజమాని కొడవలి కరుణ శేఖర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు,ఓం ప్రకాష్ జ్యువెలర్స్ ఎం.డి ఓం ప్రకాష్,ఉదయ్ కుమార్ రెడ్డి,నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ జాఫర్ రాహి,మువ్వల వెంకటేష్,ఇంజనీర్ చిన్నరెడ్డిల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారంగంలో తన తండ్రి వారసత్వాన్ని పునిణిపుచ్చుకొని అద్భుత ప్రగతి సాధిస్తున్నారన్నారు.ధనలక్ష్మి షాపింగ్ మాల్ ద్వారా కరుణ శేఖర్ ప్రజలందరికీ సుపరిచితుడు అయ్యాన్నారు.తెలుగుదేశం పార్టీలోనూ తనదైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వ్యాపార రంగంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారని కొనియాడారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో వ్యాపార రంగంలో మరింత రాణించాలని,రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కొడవలి కరుణ శేఖర్ మాట్లాడుతూ తనపై ఎంతో అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.మీ అందరి ఆదరాభిమానాలు ఇలాగే భవిష్యత్తులోను తనపై కొనసాగాలని కోరుకున్నారు.

# డయేరియా బారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టాలి

## ఎస్‌హెచ్‌జి గ్రూపులతో సమావేశం



పులివెందుల మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు పులివెందుల పురపాలక సంఘ పరిధిలో ఉన్న అన్ని ఎస్ హెచ్ జి గ్రూపులకు సంబంధించిన ఆర్పీలతో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు స్టాప్ డయేరియా-2024 ప్రోగ్రామ్ నిర్వహించడమైనది. ఈ ప్రోగ్రాం నందు మున్సిపల్ చైర్పర్సన్ వి వరప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో అపరిశుభ్ర ప్రదేశములు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఎక్కడ కూడా అపరిశుభ్రపదేశం ఉండకుండా చూడవలెనని, త్రాగునీటి నీ కూడా కలుషితం కాకుండా చూడవలెనని 0-5 సంవత్సరముల పిల్లలు ఎక్కడా కూడా డయేరియా బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొన వలయునని ప్రతి తల్లిదండ్రులకు తెలియజేయవలెనని తెలిపి ఉన్నారు అలాగే కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి వచ్చే చెత్తను తడి పొడి చెత్తలుగా వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించవలెనని, ఓ ఆర్ ఎస్ %డ% జింక్ టాబ్లెట్లను అందుబాటులో ఉంచుకొనవలెనని ,కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగవలయునని తెలుపడమైనది పైవిషయములన్నియు మెప్మా గ్రూపు సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేసినప్పుడు ప్రతి ఒక్క సభ్యురాలు కు తెలియజేపరచవలనని మరియు ఎక్కడా కూడా డయేరియా కేసులు నమోదు కాకుండా చూడవలయునని తెలిపి ఉన్నారు ఈ మీటింగ్ నందు సానిటరీ ఇన్స్పెక్టర్ టి.మురళీధర్ , సానిటరీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# వృద్ధ మహిళకు ధాత్రి ఫౌండేషన్ బాసట

## ట్రై సైకిల్ అందజేసిన డాక్టర్ స్వాతి చక్రపాణి



మదనపల్లె,మేజర్ న్యూస్ : సమాజ సేవలో ధాత్రి ఫౌండేషన్ ముందు వరుసలో ఉంటుంది.ఈ నేపథ్యంలో శుక్రవారం పోలియోతో నడవలేని పరిస్థితిలో ఉన్న బీబీజాన్ అనే వృద్ధ మహిళలకు ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శంకారపు స్వాతి చక్రపాణి ట్రై సైకిల్ ని అందజేశారు. దీంతో ట్రై సైకిల్ తీసుకున్న వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా స్వాతి చక్రపాణి మాట్లాడుతూ సమాజ సేవతోనే నిజమైన ఆత్మసంతృప్తి లభిస్తుందని తెలిపారు.మహిళల్లో ఆర్థిక స్వాలంబన చేకూర్చడానికి కుట్టు మిషన్,అల్లికలు తదితర అంశాలపై తమ సంస్థ నందు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచితంగా కుట్టుమిషన్లను అందజేస్తున్నామన్నారు. కరోనా సమయంలో వేలాది మందికి నిత్యావసర సరుకులు అందజేశామని గుర్తు చేశారు.అక్షర ధాత్రి సెంటర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను నేర్పించడం జరుగుతోందన్నారు.ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్ నందు 16వ అక్షర ధాత్రి సెంటరును ప్రారంభించామని ఆమె వెల్లడించారు.ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందజేయడమే ధాత్రి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ధాత్రి పిఆర్ఓ శంకరయ్య,కో-ఆర్డినేటర్ గీత పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పాలనలో అద్భుతంగా ఉండబోతుంది

## టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చడానికి సిఎం చంద్ర బాబునాయుడు శ్రీకారం చుట్టారని,మదనపల్లె అభివృద్ధి కోసం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మార్క్ పాలన ప్రారంభమైందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్ ఆరంభానికి ఆద్యుడు చంద్రబాబు నాయుడని,ఇప్పుడు ఏకంగా నాలుగు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి,ఇచ్చిన హామి మేరకు వృద్దులు,వికలాంగులు,వితంతువులకు నాలుగు వేల రూపాయలకు పెంచడమే కాకుండా ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబంధించిన రూ.మూడు వేల రూపాయలు కలిపి ఇవ్వడం జరుగుతోందన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా మెగా డీఎస్సీ ప్రకటించడం జరిగిందని అన్నారు.దీపం పథకం పేరిట మూడు గ్యాస్ సిలిండర్లు, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలోనే అమలు అవుతుందన్నారు.నిరుద్యోగ యువత కోసం 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే వరకు ప్రతి నిరుద్యోగ యువతకు యువగళం నిధి నుంచి మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతిని అందజేయడం,ఇలా ప్రతి పథకం అమలు చేయ డానికి ప్రణాళిక సిద్ధం చేశారని వెల్లడించారు.మదనపల్లె అభివృద్ధి కోసం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తున్నారని,ఎమ్మెల్యే ఎన్నిక అయిన వెంటనే షాజహాన్ బాష మార్క్ పాలన ప్రారంభ మైందని ప్రశంసలు కురిపించారు.అన్ని శాఖల అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసిన అభివృద్ధి పైన ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ లక్ష్మన్న,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజన్న,గండికోట గణేష్,పిల్లి రవి,నరసింహులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఎన్నిక



జమ్మలమడుగు మేజర్ న్యూస్: సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో జమ్మలమ డుగు నియోజకవర్గ ఇన్చార్జి వై.చిన్నయ్య మాదిగ ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మానికింది వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు చేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఎన్నిక:**

ఎమ్మార్పీఎస్ జమ్మలమడుగు మండల అధ్యక్షునిగా సున్నపురాళ్లపల్లె వెంకటేష్‌ను, పెద్దముడియం మండల అధ్యక్షునిగా వి. శ్రీకాంత్ ను, మైలవరం మండల అధ్యక్షునిగా ఆటో మునిస్వామిని, జమ్మలమడుగు పట్టణ అధ్యక్షునిగా వెంకటసుబ్బయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు, బొంతల ఓబులేసు, రాంపుల్లయ్య, సుబ్బరాయుడు, ఉప్పలపాడు రామకృష్ణ, సహదేవుడు, కొండాపురం శీను ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు డి. దస్తగిరి, బొంతల నాగరాజు, పొన్నతోట రాయుడు తదితరులు పాల్గొన్నారు,

# సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించాలి

## డి.ఈ.ఓకు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి



కడప సిటీ, మేజర్‌న్యూస్: ఉన్నత పాఠశాలలలో పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన సబ్జెక్టు ఉపాధ్యాయుల స్థానంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, అప్పటివరకు తాత్కాలిక పని సర్దుబాటు కింద ఉపాధ్యాయులను నియమించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు కోరారు.ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని కోరుతూ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డీఈఓ ఎం.అనురాధను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న పాఠశాల సహాయకులు పలువురు పదవీ విరమణ చేశారని, ఆ కారణంగా సబ్జెక్ట్ ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు కావస్తున్నా పదవీ విరమణ పొందిన వారి స్థానంలో ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలలో విద్యార్థులకు బోధన కుంటుపడుతున్నదని తెలిపారు. ముఖ్యంగా సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ప్రభావం 10వ తరగతి విద్యార్థులపై పడే ప్రమాదం ఉందన్నారు. పదవీ విరమణ పొందిన వారితో పాటు, దీర్ఘకాలిక సెలవులు, ప్రసూతి సెలవులు పెట్టిన వారి స్థానంలో సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతను నివారించడానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. పదోన్నతులు కల్పించే వరకు తాత్కాలిక ప్రాతిపదికన పని సర్దుబాటు చేసైనా సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.అనురాధ స్పందిస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల స్థానంలో తాత్కాలికంగా పని సర్దుబాటు కింద ఉపాధ్యాయులను నియమిస్తామని, పదోన్నతుల విషయం రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతను తీర్చాల్సిందిగా ఇప్పటికే ఉపవిద్యా శాఖ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, నాయకులు యడాల సురేష్ కుమార్, గాజుల పల్లె గోపీనాథ్, బత్తుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ

## ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండలంలోని 12 సచివాలయాల పరిధిలోని 21 గ్రామపంచాయతీలలో మే ఒకటో తేదీన పెన్షన్ దారులకు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని ఇందుకు అధికారుల సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో కృష్ణమూర్తి సూచించారు. శుక్రవారం ఆయన కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ సంబంధిత సచివాలయ కార్యదర్శి తో పాటు అధికార యంత్రాంగం ఉదయం ఆరు గంటల నుండి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టి సాయంత్రంలోపు 100% పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలన్నారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఒకేరోజు పూర్తవడానికి మండల సచివాలయ ఉద్యోగుల తో పాటు అంగన్వాడి కార్యకర్తల సహకారం తీసుకొని పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు. ఈ సమీక్షలో ఏవో ఆనంద్ కుమార్, ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, వివేకానంద, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.